తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

96428 44456 | 97050 43131



సోమవారం జనవరి 5, 2026 | సంపుటి :03 | సంచిక :185 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# ఒలింపిక్స్-2036






# నిర్వహణకు భారత్

## సన్నద్ధమవుతోంది: ప్రధాని మోదీ

వారణాసి: ఒలింపిక్స్-2036 క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. అండర్ - 17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు.

భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ ఆటతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరి వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఈ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందన్నారు.

పేజి 2లో ▶



# భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర దశ

## - దిశ మారబోతోంది: సీఎం చంద్రబాబు



అమరావతి: భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన తొలి విమానం ల్యాండింగ్ విజయవంతం కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

'2014 - 2019 మధ్య కాలంలో ఈ విమానాశ్రాయ నిర్మాణం ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టింది. పేజి 2లో ▶

# బుద్ధుడు అందరివాడు: మోదీ

## ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోదీ



దిల్లీ: బుద్ధ భగవానుడి వివేకం, ఆయన చూపిన మార్గం యావత్ ప్రపంచానికి చెందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 1898లో భారత్, నేపాల్ సరిహద్దులోని పిపరహ్వా వద్ద బయటపడిన బుద్ధ అవశేషాల అంతర్జాతీయ ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. "ద లైట్ అండ్ ద లోటస్: ద రెలిక్స్ ఆఫ్ ద అవేకన్డ్ వన్" అనే శీర్షికతో దక్షిణ దిల్లీలోని కిలా రాయ్ పిథౌరాలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు ప్రజలందరి సమైక్యతా సాధకుడన్నారు. "భారత దేశానికి సంబంధించినంత వరకూ బుద్ధ భగవానుడి అవశేషాలు కేవలం కళాఖండాలు మాత్రమే కావు.. అవి మన ఘనమైన వారసత్వ సంపద, నాగరికతలో భాగం" అని ప్రధాని పేర్కొన్నారు. పేజి 2లో ▶

## వచ్చే ఏడాది మారిషస్ వేదికగా నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు



గుంటూరు: ఆంగ్ల భాష మోజులో పడి కన్న తల్లి లాంటి తెలుగు భాషను విస్మరించవద్దని ప్రపంచ తెలుగు మహా సభల వేదికగా పలువురు ప్రముఖులు కోరారు. అవసరానికి ఇతర భాషలు నేర్చుకున్నా మాతృభాషను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా తెలుగుభాషతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలన్నారు. తెలుగు పండుగలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పేజి 2లో

## వినూత్న సంస్కరణలతో సంక్షమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా



అమరావతి: వినూత్న సంస్కరణలతో కొత్త పథకాలు అమలు చేస్తున్నామని ఏపీ సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2లో

## సీఎం రేవంత్‌కు 'నీటిపారుదల'పై కనీస అవగాహన లేదు: కేటీఆర్



హైదరాబాద్: సర్వ భ్రష్ట ప్రభుత్వానికి నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. "శాసనసభలో సీఎం మాట్లాడే భాష సరిగా లేదు. అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిడుతున్నారు. వికృతమైన మాటలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరు. ముఖ్యమంత్రికి నీటిపారుదల రంగంపై కనీస అవగాహన లేదు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా ఏమీ తెలియదు. తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి ప్రాణాలు ఇస్తానంటున్నారు. ఇప్పటివరకు తీసిన ప్రాణాలు చాలు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కృష్ణా జలాలపై

## త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా: ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్: కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతానని ఏపీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని సాయిబాబా ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సీఎం చంద్రబాబు ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్‌లోని సాయిబాబా నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతి సందర్భంలోనూ స్వాగతం పలికి, తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. అయన చివరి శ్వాస వరకు పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.

పేజి 2లో ▶



# ఒక్క మాట అన్నందుకే..

## సభను బాయ్‌కాట్ చేస్తారా?: హరీశ్‌పై కవిత ఫైర్



2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
సోమవారం జనవరి 5, 2026

## పశ్చిమ ఇబ్రహీంపట్నంలో జనవరి 06, 08 న రాష్ట్ర స్థాయి మెన్స్ ఉమెన్స్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు

### పశ్చిమ ఇబ్రహీంపట్నం కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానించువారు కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి ఫణి




పశ్చిమ ఇబ్రహీంపట్నంలో సంక్రాతి సందర్భంగా ఈ నెల 06 మరియు 08వ తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ మెన్స్ ఉమెన్స్ పోటీలు జరగనున్నాయి. పశ్చిమ ఇబ్రహీంపట్నం కమిటీ ఆధ్వర్యంలో స్థలం ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ గ్రౌండ్ నందు ప్రతి రోజు సాంగం. 04-00ల నుండి మ్యాచ్ లు నిర్వహిస్తున్నట్లు కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి ఫణి తెలిపారు.గెలుపొందిన (1) మెన్స్ మొదటి బహుమతి 60000 రూపాయలు, రెండవ బహుమతి 50000 రూపాయలు, మూడవ బహుమతి 40000, (2) ఉమెన్స్ బహుమతి మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ బహుమతి 40 వేల రూపాయలు, మూడవ బహుమతి 30 వేల రూపాయలు.

## జి కొండూరు లో నీరు వృధా. విద్యార్థులు అవస్థ.

జి కొండూరు మండలం కోడూరు లో కృష్ణా నీటి పైపులైను లీకేజీ తో గత ఆరు నెలలుగా నీరు వృధాగా పోతుంది డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఆ నీరంతా రహదారిపైనే ప్రవహిస్తూ చెరువులు లను తలపిస్తుంది దీంతో వాహనదారులు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు దీనివలన తరచు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి కావున తక్షణమే కృష్ణ నీటి పైపులైను లీకేజీ ను మరమ్మత్తులు చేపించాలని గ్రామస్తులు వాపోతున్నారు.



## అనుమానాస్పదంగా మహిళ మృతి ..!

మండల కేంద్రమైన ఒంటిమిట్ట లోని దిగువ వీధిలో ఆదివారంలాస్య ప్రియ అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకోంది మృతి చెందిన మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు..

## ప్రతి కార్యకర్త కు అండగా ఉంటా...

### మాజీశాసనసభ్యులు డా, గాదరి కిషోర్ కుమార్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల లో వివిధ గ్రామాల్లో పర్యటించి అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రజా ప్రతినిధులను కార్యకర్తలను ఇంటింటికి వెళ్లి పరామర్శించారు వెంపటి గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య మాజీ సర్పంచ్ తునికి సాయిలు సూర్యానాయక్ తండ కు చెందిన మాన్సింగ్ నాయక్ ను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొన్నారు ప్రతి ఒక్కరికీ బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని బరోసాఇచ్చారు ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకొంటానని అభయం ఇచ్చారు ఈ కార్యక్రమంలో... మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ దొంగరి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య గునుగంటి సంతోష్ రచ్చ నవీన్ బొంకూరు మల్లేష్ కొండగడుపుల వెంకటేష్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ప్రారంభమైన బ్రదర్ జోసెఫ్ తంబి నవదిన ప్రార్థనలు: 'దైవసేవకులు బ్రదర్ జోసెఫ్ తంబి' పుస్తకావిష్కరణ

గన్నవరం నియోజవర్గం రాచకొండ మీడియా ప్రతినిధి సురేష్

2026 జనవరి 13 నుండి 15 వరకు జరుగు బ్రదర్ జోసెఫ్ తంబి 81 వ వర్ధంతి తిరునాళ్ళు సందర్భముగా జనవరి 4 వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు తంబి సమాధి వద్ద ఫాదర్లు, కన్యాస్త్రీలు, బ్రదర్లు, గుడి పెద్దలు, సంఘస్తులందరి సమక్షంలో రెవ.ఫాదర్.బి.సురేష్ బాబు ఎంఎస్ఎఫ్ఎస్, ప్రొవిన్సియల్ (విశాఖపట్నం) పతాకావిష్కరణ చేసి నవదిన ప్రార్థనలు ప్రారంభించారు.నవదిన ప్రార్ధనలలో మొదటిరోజు ఫాదర్.బి. సురేష్ బాబు ప్రసంగిస్తూ దేవుని ప్రేమ గురించి మాట్లాడుతూ దేవుడు ఈ లోకాన్ని ఎంతో ప్రేమించాడని, మానవులను రక్షంచడానికి ఈ లోకానికి వచ్చారని, మనమందరం దేవుని ప్రేమ కలిగి వుండాలని, తంబి కూడా దేవుని ప్రేమకలిగి జీవించాడని, మనలని ప్రేమించి ప్రార్థించిన ప్రతి ఒక్కరికి ఆయన మధ్యస్థ ప్రార్థనల ద్వారా అద్భుతాలు చేస్తున్నాడని, దైవ ప్రేమ కలిగిన తంబి లాంటి వ్యక్తి మన మద్యలో వుండటం మన అదృష్టమన్నారు.ప్రాన్సిస్కన్ కపూచిన్ సభకు చెందిన శ్రీ ప్రవీణ్ కుమార్ గోపు, ఓఎఫ్ఎం టోపీ. బ్రదర్ జోసెఫ్ తంబి జీవితం ఆధారంగా రచించిన ౘదైవసేవకులు బ్రదర్ జోసెఫ్ తంబి ౘ అనే పుస్తకాన్ని మేరీమాత కపూచిన్ ప్రావిన్స్ ప్రొవిన్సియల్ ఫాదర్ మరియదాసు ప్రత్తిపాటి ఆవిష్కరించారు.మొదటి రోజు ప్రార్ధనలను లూర్ధునగర్ వాసులు కొనియాడారు. నవదిన ప్రార్ధనలో పుణ్యక్షత్ర రెక్టర్ జోసెఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు, సహాయక గురువులు, ఇతర గురువులు, మఠవాసులు, కన్యా స్త్రీలు, సంఘస్తులు, భక్తులు పాల్గొని తంబి తిరునాళ్ళు ఘనంగా జరగాలని ప్రార్థనలు చేశారు.ప్రార్థనల అనంతరం పుణ్యక్షత్ర రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు మాట్లాడుతూ దివ్య బలిపూజ సమర్పించిన ఫాదర్ సురేష్ బాబు కి దన్యవాదాలు తేలిపారు. నూతనంగా ఆవిష్కరించిన దైవ సేవకులుబ్రదర్ జోసెఫ్ తంబి పుస్తకం ప్రతి ఒక్కరు చదివి తంబి జీవితాన్ని ఆదర్శం గా తీసుకోని ఆయన అడుగు జాడల్లో నడవాలని, ఆయన సుగుణాలను మన జీవితాలలో కూడా అన్వయించుకోవడానికి ప్రయత్నించాలని సూచించారు. తిరునాళ్లకు కావలసిన అన్ని పర్మిషన్స్ తీసుకున్నామని, . తంబి పండగ అందరి పండుగ అని ప్రతి ఒక్కరు సహృదయం తో సహకరించాలని కోరారు. తదనంతరం దివ్య బలి పూజ సమర్పించిన ఫాదర్ బి సురేష్ బాబు ని సన్మానించారు.





## వినూత్న సంస్కరణలతో సంక్షమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా

మొదటి పేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు రూ.60 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించామని వెల్లడించారు. పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఎన్ఎస్ఎఫ్డీసీ రుణాలు తీసుకున్నవారికి రూ.40 కోట్ల వడ్డీ మాఫీ చేశామని గుర్తుచేశారు. "చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో అంబేడ్కర్ గురుకులాలు, సంక్షమ వసతి గృహాలకు మరమ్మతులు చేశాం. రూ.60 కోట్లతో గురుకులాలు, వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు సురక్షత మంచినీరు అందిస్తున్నాం. రూ.105 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం.

వైకాపా హయాంలో ఒక్క హాస్టల్ నిర్మించలేదు. కనీసం హాస్టళ్లకి మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం పెంచేందుకు కొత్తగా శానిటరీ వర్కర్స్‌ను నియమిస్తున్నాం. ఐఐటీ, నీట్‌లో తృటిలో అవకాశం చేజారిన వారికి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. నర్సింగ్ విద్యార్థులకు ఉచితంగా జర్మనీ భాషలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాం. రాష్ట్రంలో 340 మంది ఎస్సీ, ఎస్టీ యువతకు సివిల్స్ ఉచిత కోచింగ్ అందిస్తున్నాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంద్రధనస్సు లాంటి 7 వరాలు ప్రకటించాం. దివ్యాంగులకు ఉచితంగా 1750 త్రీ వీలర్స్ పంపిణీ చేయనున్నాం. ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం" అని చెప్పారు.

## ఒక్క మాట అన్నందుకే.. సభను బాయ్‌కాట్ చేస్తారా?: హరీశ్‌పై కవిత ఫైర్

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట: అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా కృష్ణానీటిపై ప్రభుత్వం అబద్ధాలు చెప్పిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సూర్యాపేటలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

**అది ఎవరి నిర్ణయం..?**

"వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక్క మాట అన్నందుకు అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తారా? ఆ అంశంపై వాకౌట్ చేస్తే తరువాత సభకు రావచ్చు కదా.. మిగతా బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా..? సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీశ్ రావుదేనా? బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ ఓ గుంపును తయారు చేస్తున్నారు. బాయ్‌కాట్ నిర్ణయం అధిష్ఠానానిదే అయితే.. అది మంచిది కాదు. బయట సభలు పెడుతూ.. చట్టసభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదు. కృష్ణా పంపకాల్లో హక్కులు తగ్గించి హరీశ్ సంతకం ఎందుకు పెట్టారో చెప్పి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేయాల్సింది. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి మార్పు చేశారు. హరీశ్ నిర్ణయాలతో సాగు నీటి ప్రాజెక్టులకు తీవ్రం నష్టం జరిగింది" అని కవిత విమర్శించారు.

"కేసీఆర్ తప్పులు చేశారనే వాదన తప్ప కృష్ణానది నీటి వాటాపై చర్చ లేదు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారు. కృష్ణాపై చిత్తుశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్ణాటకతో పేచీ ఉంటే.. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు పరిష్కరించడం లేదు? గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్టు జాతీయ హోదాను తొలగించాలని, ఆల్మట్టి ఎత్తు తగ్గించాలని తీర్మానం చేయాలి" అని కవిత వ్యాఖ్యానించారు.

# కృష్ణా జలాలపై

### త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా: ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

సమైక్య రాష్ట్రంలో వికలాంగుల కమిటీ చైర్మన్ గా సేవలందించడం అభినందనీయమన్నారు. సాయిబాబా కుటుంబం చాలా సమస్యల్లో ఉన్నట్లు తెలిసిందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాయిబాబా ఇంటి నుంచి తిరిగి వెళ్తుండగా.. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందించారు. త్వరలోనే అన్ని విషయాలు చెబుతానని పేర్కొన్నారు.

## ఆ కంటెంట్‌ను తొలగించి.. దానిని అప్‌లోడ్ చేసిన అకౌంట్లను సస్పెండ్ చేస్తాం: ఎక్స్



దిల్లీ: ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' కీలక ప్రకటన చేసింది. తమ వేదికపై పోస్టు చేసిన చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను పూర్తిగా తొలగించడంతోపాటు.. వాటిని అప్‌లోడ్ చేసిన ఖాతాలను శాశ్వతంగా సస్పెండ్ చేస్తామని వెల్లడించింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు 'ఎక్స్ గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్' ఖాతా ద్వారా ఈ ప్రకటన విడుదల చేసింది.

అంతకుముందు తమ ఏఐ సేవలు గ్రోక్‌ను ఉపయోగించి అశ్లీల కంటెంట్ సృష్టించినవారిపై, నేరుగా అలాంటి వాటిని అప్‌లోడ్ చేసిన వారిపై ఒకే రకరమైన చర్యలు తీసుకుంటామని ఎలాన్ మస్క్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అనంతరం గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ కూడా స్పందిస్తూ చట్టవిరుద్ధ కంటెంట్ ఉన్న ఖాతాలను సస్పెండ్ చేస్తామని హెచ్చరించింది. ఎక్స్ నియమాలకు సంబంధించిన లింక్‌ను కూడా షేర్ చేసింది.

గ్రోక్‌తో చట్టవిరుద్ధ కంటెంట్ సృష్టిస్తే కఠిన చర్యలు: ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఎక్స్ వేదికపై స్థానిక చట్టాలకు విరుద్ధంగా అశ్లీల, అనుచిత కంటెంట్ పెరుగుతున్నట్లు భారత ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా గ్రోక్ ఏఐతో మహిళలపై అసభ్యకర చిత్రాలు సృష్టించి పోస్టులు చేసిన ఘటనలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే జనవరి 2న ఎక్స్‌కు నోటీసులు జారీ చేసింది. గ్రోక్‌తో రూపొందించిన అసభ్య కంటెంట్‌ను తొలగించాలని, దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని దీనిలో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఎక్స్ చర్యలు చేపట్టింది.

## ఒలింపిక్స్-2036 నిర్వహణకు భారత్ సన్నద్ధమవుతోంది: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు.జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుద్ధుడు అందరివాడు: మోదీ

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో పలువురు బౌద్ధ పండితులు, వివిధ దేశాల దౌత్యవేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. దాదాపు 125 ఏళ్ల అనంతరం ఈ పవిత్ర అవశేషాలు భారత్‌కు తిరిగి వచ్చాయని ప్రధానమంత్రి అన్నారు. ఈ అవశేషాలు బౌద్ధ జనాభా అధికంగా ఉన్న వియత్నాం, థాయ్‌లాండ్ తదితర దేశాల్లో ప్రదర్శితమయ్యాయని తెలిపారు. భారతదేశం కేవలం బౌద్ధ అవశేషాల సంరక్షకురాలే కాదు, బౌద్ధ సంస్కృతిని సజీవంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతనూ నిర్వర్తిస్తోందని చెప్పారు. బుద్ధుడు తన ప్రవచనాలను వినిపించడం కోసం ఉపయోగించిన పాలీ భాషకు తమ ప్రభుత్వం శాస్త్రీయ భాషగా ప్రత్యేకస్థాయి కల్పించిందన్నారు.

# భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర దశ

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది జూన్ నాటికి మిగిలిన 4 శాతం పనులు కూడా పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. గడిచిన 18 నెలల్లో విమానాశ్రయ పనులు వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి రావడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. భోగాపురం ఎయిర్ పోర్టు ఆ ప్రాంత కనెక్టివిటీ పెంచి అభివృద్ధికి దోహద పడుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, నేషనల్ హైవేలు, ఐటీ సహా వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థల రాకతో ఉత్తరాంధ్ర దశ దిశ మారబోతోంది. అన్ని ప్రాంతాల సమగ్రఅభివృద్ధికి సంకల్పంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కోరుకుంటూ....ఈ శుభసందర్భాన ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నా" అని చంద్రబాబు పోస్టు పెట్టారు.

**ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు: మంత్రి లోకేశ్**

"భోగాపురానికి వాలిడేషన్ ఫ్లైట్ రాకతో ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు వచ్చినట్లు అయింది. ఆ ప్రాంత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుంది. కనెక్టివిటీ పెరుగుదల సహా ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి ఇది బలమైన పునాది. ఈ ప్రాజెక్టుకు దూరదృష్టితో మార్గనిర్దేశం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. ఈ ఏడాది జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధం కానుంది" అని లోకేశ్ వెల్లడించారు.

**గేమ్ ఛేంజర్: బీసీ జనార్దన్ రెడ్డి**

"భోగాపురం విమానం ల్యాండింగ్ ఏపీ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్. వాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరం. రాష్ట్ర విమానాయానరంగంలో ఇది చరిత్రాత్మక ఘట్టం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఎంతో దోహదపడుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారతాయి" అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు.

## వచ్చే ఏడాది మారిషస్ వేదికగా నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు

మొదటి పేజీ తరువాయి

తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోన్న చర్యలు సరిపోవని, మరిన్ని చర్యలు తీసుకుని భాషను అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే ఏడాది మారిషస్‌లో నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు జరపాలని తీర్మానించారు.

గుంటూరులో రెండో రోజు జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పలువురు ప్రముఖులు, భాషాభిమానులు, సాహితీ వేత్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య పాల్గొన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుభాష ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తూనే.. భాషాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజలు తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తూ ప్రసంగించారు. తెలుగు భాషాభివృద్ధి సహా తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భావితరాలు కొనసాగించాల్సిన ఆవశ్యకతను చింతకాయల అయ్యన్న పాత్రుడు వివరించారు. ఇతర దేశాల్లో ఉండేవారే మన పండుగలను ఘనంగా జరుపుకొంటున్నారని, తెలుగు రాష్ట్రాల్లోని వారే తెలుగు పండుగలను మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను మాత్రం రాత్రంతా ఘనంగా చేసుకుంటున్న ప్రజలు.. ఆ స్థాయిలో ఉగాది, దసరా, సంక్రాంతి పండుగలను ఘనంగా నిర్వహించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలను ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటాలని సూచించారు.

పిల్లలకు మాతృభాష తప్పనిసరిగా నేర్పించాలి: జస్టిస్ జయసూర్య

తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాష తెలుగును తప్పని సరిగా నేర్పించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య కోరారు. కొందరు తెలుగు భాషను విస్మరిస్తూ ఆంగ్ల భాషను ప్రోత్సహిస్తున్నారని.. ఇది సరికాదని పేర్కొన్నారు. ఆంగ్లం నేర్చుకోవచ్చు... కానీ మాతృభాష తెలుగును ఎప్పటికీ విస్మరించకూడదని సూచించారు. మాతృభాషను అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న ఆయన.. తెలుగు పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

మారిషస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జనసేన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నా.. మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇద్దరూ తెలుగు భాషాభిమానులేనని.. మాతృభాష అభివృద్ధికి మరింత చర్యలు తీసుకుంటారనే విశ్వాసం తనకుందన్నారు. మారిషస్ దేశంలో తెలుగు భాష అభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆ దేశాధ్యక్షుడు అనేక చర్యలు తీసుకొంటున్నారని చెప్పారు. మారిషస్‌ను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రప్రభుత్వం తెలుగుకు వెలుగులు అద్దాలని పేర్కొన్నారు.

తెలుగు భాష తియ్యదనాన్ని పిల్లలకు నేర్పాలి: ఎమ్మెల్యే రామాంజనేయులు

మనుగడ కోసం ఇతర భాషలు నేర్చుకోవచ్చు కానీ.. తల్లి భాష తెలుగును ఎట్టి పరిస్థితుల్లో విస్మరించవద్దని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు సూచించారు. సాహిత్య పరంగా తెలుగు భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. తెలుగు శాసనాలు, తెలుగు భాష తియ్యదనాన్ని పిల్లలకు నేర్పాలనే సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని, వారి పేరిట ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మాతృభూమి, మాతృదేశం, మాతృమూర్తిని మరచిపోలేని మానవత్వంతో కూడిన తెలుగు జాతి మనదని తెదేపా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.2027 జనవరి 8, 9, 10 తేదీల్లో మారిషస్‌లో 4వ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించాలని మారిషస్ దేశ తెలుగు మహా సభ నిర్ణయించింది.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
సోమవారం జనవరి 5, 2026

# వేద పండితులతో చతుర్వేద పారాయణం వేద గోష్టి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(త్యాగరాజ ఆరాధోనోత్సవం, అనపర్తి):** శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో అనపర్తి టిటిడి కళ్యాణ మండపంలో శ్రీ ఉమా రామలింగేశ్వర వేద శాస్త్ర పరిషత్ 33 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ వేద పండితులతో చతుర్వేద పారాయణం వేద గోష్టి నిర్వహించారు. ఆదివారం నాలుగు వేదాలకు సంబంధించిన వేద పండితులు వేద పారాయణం చేసి సభకు విచ్చేసిన శ్రోతలు అందరికీ వేద ఆశీర్వచనాలు అందించారు. లోక కళ్యాణార్థం నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకట రామారెడ్డి సోదరుల సౌజన్యంతో వేద గోష్టి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ శారద సంగీత కళా సమితి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్ 2 లాస్ట్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ నాయకులతో కలిసి హాజరై ముగ్గుల పోటీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి... కార్పొరేటర్ దొడ్ల



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సంక్షమ సంఘాల ప్రతినిధులు సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించాలని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ కాలనీ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన వెంకటపాపయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై వారి చేతులమీదుగా క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరంలనే ఈసారి కూడా వెంకటపాపయ్య నగర్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించుకోవడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, జూపల్లి జనార్ధన్ రావు, ఆర్. నాగేశ్వరరావు, దేవేందర్, జీవన్ రెడ్డి, రాందాస్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, మహీందర్ రావు, దయాకర్, రాంచందర్ రెడ్డి, సత్యం రావు, ఎస్.కిషన్, ఎల్లయ్య, రమేష్, నరసింహ, విక్కీ, అశోక్ రావు, రఘు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి నియోజకవర్గంలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం: మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అనపర్తి నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మద్దతుతో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అక్రమం గా మద్యం విక్రయిస్తున్నారని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మద్యం సీసా పై ఎం ఆర్ పి కంటే పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విజయవాడ నుంచి కల్తీ మద్యం తెచ్చి విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ధరల పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ అక్రమాలకు ఎమ్మెల్యేకు సంబంధం లేకపోతే ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు.

# ప్రొఫెసర్ ముప్పా నరసింహ రెడ్డి ఇకలేరు

**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 04:**
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పనిచేసిన ముప్పా నరసింహరెడ్డి ఆదివారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నరసింహ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ముప్పా నరసింహ రెడ్డి 17 జనవరి 1941లో జన్మించారు. ఆయనకు భార్య ఎం. భారతి, కుమార్తె ఎం. అర్పితారెడ్డి, అల్లుడు ఎం.గోపాల్ రెడ్డి ఐఏఎస్ ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన, అక్కడే మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించారు. లెక్చరర్ రీడర్, అనంతరం భూ విజ్ఞాన విభాగంలో ప్రొఫెసర్గా (1999-2001)



విధులు నిర్వహిస్తూ విభాగాధిపతిగా 1995-1998 వరకు బాధ్యతలు నిర్వహించారు. ఎనిమిది మంది పీహెచ్డీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, జాతీయ స్థాయి పరిశోధన ప్రాజెక్టులకు విలువైన సేవలు అందించారు. 1989లో నిర్వహించిన 8వ భారతీయ అంటార్కిటికా శాస్త్రయాత్రలో భారతీయ విశ్వవిద్యాలయాల తరపున ఏకైక ప్రతినిధిగా పాల్గొని ప్రశంసా పత్రం పొందారు. ఆయన జీవితంలోని అత్యంత గౌరవప్రద ఘట్టం ఇది. అనంతరం మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడిగా, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ గా, ఢిల్లీ ఐఐటీ గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందించి విద్యా రంగానికి విశేష గౌరవం తీసుకొచ్చారు. వృత్తిపరమైన విజయాలకే పరిమితం కాకుండా కుటుంబానికి అంకితమైన వ్యక్తిగా సత్యనిష్ఠ, మానవీయత, వినయంతో అందరి గౌరవాన్ని పొందారని పలువురు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన జ్ఞానం, మార్గదర్శకత్వం అనేక జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. జ్ఞానం, సేవ, విలువలతో నిర్మితమైన ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు.

# శబరిమలలో శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అన్నదాన వితరణ

- అన్నదానానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి
- రాజ్యసభ సభ్యులు ఏం. అనిల్ కుమార్ యాదవ్

**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 04:**
శబరిలో అయ్యప్ప స్వాముల కోసం శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ప్రతియేటా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ప్రతినిధులు గత 20 ఏళ్లుగా అయ్యప్ప భక్తులకు శబరిమల లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఆదివారం ఉస్మాన్ గంజ్ లోని శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి కార్యాలయం వద్ద అన్నదానంకు సంబందించిన వంట సామగ్రి లారీని అనిల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి



అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి భద్రేశ్వర్, కోశాధికారి సిపి అనిల్ నాయర్ ల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజంలో ఉన్న ఇతర స్వచ్ఛంద సంస్థలు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అనిల్ కుమార్ యాదవ్ సూచించారు. ఒకపక్క సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరోపక్క తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ చిన్నారులను అక్కున చేర్చుకొని వారికి విద్యా వసతి భోజనం కల్పించి సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమని అన్నారు, అనంతరం బాస్ సంస్థ అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి, భద్రేశ్వర్ లు మాట్లాడుతూ.. శబరిలో ప్రతి రోజు 20 వేల మంది అయ్యప్పలను అన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు, సద్వినియోగపర్చుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు, ప్రణాళిక సిద్ధం చేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు విజయ భాస్కర్, విజయేందర్ రెడ్డి, దేవత ఓంకార్ గుప్తా, నార్ల జగదీష్, నర్సింగ్ రావు, వెంకటేశం గురుస్వామి, క్యాతం రాధాకృష్ణ, కట్ట హరికృష్ణ, నరేష్ పటేల్, శ్రీహరి, వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు ఎస్. ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద నగర్ లో అన్ని రకాల వసతుల కోసం మరిన్ని నిధులు సమకూరుస్తా... పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కాలనీల వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా సప్తగిరి కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కు సహరించాలని, నాల కిరువైపుల ప్రహరీ గోడ నిర్మించాలని , కాలనీ రోడ్ల పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, వీధి దీపాలను మెరుగుపర్చలని గాంధీ దృష్టికి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...



అందరి సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి చేస్తానని, కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ నిధుల నుండి కమ్యూనిటీ హాల్, సీసీ కెమెరాలు ఏర్పాటుకు త్వరలోనే నిధులు మంజూరి చేయిస్తాని కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని కాలనీ వాసుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తానని, నిధులు మంజూరు కాగానే ప్రారంభించి కాలనీ వాసులకు అందుబాటులో కి తీసుకువస్తామని గాంధీ తెలియచేసారు. కాలనీ లో నాలకిరువైపుల ప్రహరీ గోడ నిర్మిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కృషి చేస్తామని కాలనీ లో



రోడ్డు ప్రమాదాల నివారణ కై అవసరమున్న చోట స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలియచేసారు.
అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, శర్మ, మల్లయ్య, హర్ష ,ప్రవీణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బేగంబజార్ లో ఘనంగా కలశ శోభాయాత్ర

**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 04:**
ప్రముఖ సంఘ సేవకులు మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడి ల నేతృత్వంలో ఆదివారం, బేగంబజార్ ఫీల్ ఖానా పంచాయతీ బాడ లో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీ మహా భాగవత్ కథ ప్రవచనాలను పురస్కరించుకొని శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పీఠాధిపతి కేశవ్ మహారాజ్, వైజాగ్ పీఠాధిపతి పర్వత్ మహారాజ్, బృందావన్ నుంచి భక్తి భూషణ్ బుదయాల్ మహారాజ్, దామోదర్ మహారాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీకృష్ణ భగవాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 501 మహిళలతో ప్రత్యేక వస్త్రధారణతో మహిళలు తల పైన కలశాలను ధరించి భారీ కలశ శోభాయాత్రను నిర్వహించారు. ఈ శోభాయాత్రలో మహిళలు శ్రీకృష్ణ భగవాన్ ఆధ్యాత్మిక పాటలను ఆలపిస్తు, నృత్యాలు చేస్తూ కృష్ణ భగవానుని స్మరించుకుంటూ ముందుకు సాగారు. ప్రత్యేక గుర్రపు



బగీలలో పీఠాధిపతులు కూర్చుని భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు. శ్రీకృష్ణ, రాధా, సీతారామ లక్ష్మణులు ఆంజనేయులు, లక్ష్మ నరసింహ స్వామి, నారద ముని,, వేషాధారణలో భక్తులను అమితంగా ఆకట్టుకున్నారు. అడుగడుగునా
ఏర్పాటు చేసిన స్వాగత వేదికల పై నుండి భారీ కలశ యాత్ర పైన పూల వర్షం కురిపించారు. ఫీల్ కాన, అజిత్ ప్లాజా, బాలగంగాధర్ తిలక్ స్టాచు, సంగ్రుషి భవన్ కు కలశ యాత్ర చేరుకుంది. దీంతో బేగంబజార్ లో కలశ శోభాయాత్రతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ప్రతి



సంవత్సరం మాదిరీ గానే ఈసారి కూడా కలశ శోభాయాత్రతో వైభవంగా నిర్వహించామని నిర్వాహకులు మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడీలు పేర్కొన్నారు. ఈ కలశ శోభాయాత్రకు దివంగత మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ తనయుడు ఏం. విక్రమ్ గౌడ్, బేగంబజార్ కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్, బిజెపి నాయకులు మహేందర్ వ్యాస్, శ్రీరామ్ వ్యాస్, రాదేశాం, రాంప్రకాష్ నాగుల, రాందేవ్, పవన్ పూజారి, లో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోంది... టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సమస్యలు ఎంత పెద్దవైన వాటి పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్లో ఆదివారం స్థానికుల ఆహ్వానం మేరకు సమస్యలపై అయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కాలనీ పరిధిలో ఉన్న దాదాపు 80 శాతం పార్కు స్థలాలు కబ్జా అయ్యాయని ప్రజలు బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే హైడ్రా ఇన్స్పెక్టర్ తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు.



వీలైనంత త్వరగా లేఅవుట్ పరిధిలోని పార్కు స్థలాలు అన్నింటిలో ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలని బండి రమేష్ హైడ్రా అధికారులకు సూచించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు వీధిదీపాలు తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొ పాల్గొని విజేతలకు బండి రమేష్ బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ పరువు తీసింది ఎవరు..?

- ముదిరిన ముసలి ఊసరవెల్లులా..?
- రాజకీయ పరిజ్ఞానం లేని ప్రజా ప్రతినిధా..?
- తప్పిదం ఎవరిదైనా పూడ్చలేనంత నష్టం జరిగింది
- కొత్త - పాత కొట్లాటకు కారకులెవరు..?
- రాష్ట్ర నాయకత్వం ను భయపెడుతున్న హిజ్రా హిందువు ఎవరు..?
- వికారాబాద్ జిల్లా బిజెపి కొత్త అధ్యక్షుడి నియామకం

ప్రశ్నార్థకం..?

**తెలుగు వెలుగు: వికారాబాద్, ప్రతినిధి: జనవరి: 4,**

వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ పరువు తీసింది ఎవరు..? అనే సంశయం అందరిని ఆలోచింప చేస్తుంది. ఈ పరిణమానికి పార్టీ నాయకులా... అధికార పార్టీ వేసిన కుట్రనా... మరేమైనా కారణమా అని పార్టీ కోసం ఫుల్ టైమర్లు ఆలోచించడం మొదలుపెట్టారనీ విశ్వాసనీయ సమాచారం. రాష్ట్ర కార్యాలయంలో పదాధికారులకు తెలియకుండా రాష్ట్ర అధ్యక్షుడికి ఓ ప్రజా ప్రతినిధి జిల్లా అధ్యక్షుడు గా కొనసాగుతున్న కొప్పుల రాజశేఖర్ రెడ్డి నీ తొలగిస్తే తాను పార్టీలో ఉంటాను... కాదు కూడదంటే తాను పార్టీకి రాజీనామా చేస్తానని అల్టీ మేటం బెదిరింపు వల్లే రాజశేఖర్ రెడ్డి నీ మార్చి, కరణం ప్రహ్లాద్ రావు ను జిల్లా కన్వీనర్ గా నియమించారు. ఈ విషయం గొప్యతగా ఉంచారు. స్వయంగా పార్టీ పనులు చెయ్యరు ఎవరన్నా చేస్తే సహించని కొందరు కోపంతో హైకమాండ్ కీ పిర్యాదులు, చాడీలు చెప్పడం మొదలుపెట్టారు. అక్కడ పప్పులు ఉడకలేదు. రాజకీయ కుట్రకు తెరలేపిన కొందరు నీచమైన ఆలోచనలు చేసి ఎంపీ కొండా విశ్వశ్వర్ రెడ్డి కీ చాడీలు... మీరు రేఖమాండ్ చేసిన వ్యక్తి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మీకే పోటీ అంటున్నాడు అని చాటు మాటలు చెప్పడం ప్రారంభించారు. తన మద్దతుతో పదవి చేపట్టి నాకే పోటీపడతాడా అని కోపంతో హైకమాండ్ పై వత్తిడి చెచ్చాడని ప్రచారం జోరుగా సాగుతుంది. రాజశేఖర్ రెడ్డి చేసిన తప్పిదం ఏమిటంటే తాను క్రియాశీకలంగా పనిచేయడం కొత్తగా పార్టీలో చేరడం, సీనియర్లకు కంఠగింపుగా మారింది. పదే-పదే వచ్చే ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలోని నాల్గు ఎమ్మెల్యేలు కొడంగల్, పరిగి, తాండూర్, వికారాబాద్ స్థానాల్లో బీజేపీ నీ గెలిపించడం తెలంగాణ లో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టి మంత్రివర్గంలో తాను ఉంటానని ప్రకటించడం జరిగింది.

ముదిరిన ముసలి ఊసరవెల్లులకుట్రలు

బీజేపీ పార్టీ అగ్రవర్ణాల పార్టీగా ముద్రపడ్డది, ఈ పార్టీలో బీసీలు, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ కులస్థులకు నామ మాత్రపు హొదాలు, వివిధ మోర్చాలకు ప్రాధాన్యత లేని పదవులు కట్టబెట్టి తమ పార్టీలో కూడా అన్ని మతాలు, కులాల ప్రాతినిద్యం ఉందని డప్పు కొట్టుకునే వారు. వాస్తవానికి వికారాబాద్ జిల్లాలో బ్రాహ్మణ, రెడ్డి కులస్థులే ఉమ్మడి రంగారెడ్డి మొదలుకొని ప్రస్తుతం కొత్త జిల్లావికారాబాద్ లో కూడాను అదే తంతు కొనసాగింది.

రాజకీయ పరిజ్ఞానం లేని ప్రజా ప్రతినిధా..?

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వశ్వర్ రెడ్డి రెండు దాపాలుగా ఎంపికైయ్యారు. స్వపక్షం, ప్రతిపక్షం పార్టీలకు చెందినవారు కొండాకు ధనం, తెలివితేటలు, వ్యాపారం లో మంచి నైపుణ్యం, రాజ్యాంగం పై పూర్తి అవగాహనా ఉన్నప్పటికి రాజకీయ అనుభవం లేక ఏ పార్టీలో ఉన్న ఒరిగేది ఏమి ఉండదని, నష్టం జరుగుతాదని ఆరోపిస్తున్నారు.

తప్పిదం ఎవరిదైనా పూడ్చలేనంత నష్టం జరిగింది

వికారాబాద్ జిల్లాలో బీజేపీ పార్టీకి జరిగిన నష్టం ఎవ్వరు పూడ్చ లేనంత జరిగిందని, ఆ పార్టీ క్రియాశీల సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త - పాత కొట్లాటకు కారకులెవరు..? అనే చర్చలు మొదలైనాయి సీనియర్లు పదవులు కోరుకోవడం లో తప్పు లేదు, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉండాల్సిన నిబద్ధత కల్గిన వారే నిజమైన కార్యకర్త గా పార్టీ హైకమాండ్ పరిగనిస్తుంది. పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడం అంటే ఆ పార్టీ నీ, నాయకులను, సిద్ధాంతాన్ని విబేదించిన వారీగా పరిగణలోకి తీసుకుంటుంది. కానీ ఇక్కడ దీనికి వ్యతిరేకంగా జిల్లా అధ్యక్షడి పదవీకోసం వ్యక్తిగత స్వార్ధాలతో విభేదాలు ఉన్న వర్గాలు సీనియర్ వ్యక్తులు ఒక్కటై కుట్రలు చేయడమే విచిత్రం, రాష్ట్ర అధ్యక్షుడు నియమించిన కొత్త కమిటీని ఆరు నెల లల్లో రద్దు చేయించడంలో విజయం సాధించినప్పటికి, పార్టీ భలోపెతం చేయడంలో అపజయం పొందారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు, ఈ విషయాలు రాష్ట్ర కమిటీ ఆలస్యంగా గుర్తించింది.

రాష్ట్ర నాయకత్వం ను భయపెడుతున్న హిజ్రా హిందువు ఎవరు..? అనే సంశయంలో పరిశీలకులు తల గోకుంటున్నారు. సనాతన ధర్మాన్ని పునికి పుచ్చుకొని, దేశం, ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ కోసం రూపు దిద్దుకున్న హిందూ పక్షపాతి పార్టీ గా ముద్రపడ్డ బీజేపీ, సిద్ధాంతాలు నమ్మిన హిందువులు తమ పార్టీలో కొనసాగుతారని, అలాంటి నాయ కత్వాన్ని బెదిరించిన నయవంచన బృవన్న ఎవరని గుర్తించేందుకు రహస్యంగా పార్టీ అనుభంద సంఘాలు కార్యాచరణ మొదలుపెట్టాయి.

వికారాబాద్ జిల్లా బిజెపి కొత్త అధ్యక్షుడు ఎవరు..?

జిల్లా కు కొత్తగా బీజేపీ అధ్యక్షునిగా ఎవరిని నియమిస్తే పార్టీ బలపడుతుందని రాష్ట్ర కమిటీలో చర్చలు జరిపినట్లు పార్టీ నాయకులు తెలిపారు. సీనియర్లకు జిల్లా పార్టీపదవులు కట్ట బెడితే యెల్లయ్య గొంగడి ఏసింతనే చందంగా ఉంటుందని నిర్ణయించి నట్లు సమాచారం. పార్టీకి ఇన్నాళ్లు సేవలందించిన వారు పార్టీకి సలహాదారులుగా వ్యవహారిస్తే మంచిదని, యువ నాయకత్వానికి ప్రోత్సహం కల్పించాలనే కేంద్ర పార్టీ ఆదేశాలను పరిగణలోకి తీసుకుని పార్టీని భలోపితం చేసేందుకు ప్రతి కార్యకర్త సహకరించాలని, సందేశాన్ని జిల్లాల కమిటీలకు చేరవేయనున్నట్లు తెలిసింది. వికారాబాద్ జిల్లాలో ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతున్న నాయకులు పార్టీ పట్ల సంపూర్ణ అంకితభావం తో పనిచేయడం లేదని కేంద్ర పార్టీ పరిశీలకులు గుర్తించారని, పార్టీకీ పూర్తి సమయాన్ని కేటాయించి ముందుకు నడిపే వారికోసం వేదుకుతున్నారు. బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాలకు చెంది ఆర్థికంగా ఉండి పార్టీ కార్యక్రమాలకు ఖర్చులు భరించే వారిని జిల్లా అధ్యక్ష పదవికి నియమించేందుకు నిర్ణయం జరిగినట్లు సమాచారం. రాజశేఖర్ రెడ్డి రాజీనామా తర్వాత జిల్లా బిజెపి పదవి కన్వీనర్ కే పరిమితం అయ్యింది. ఆ పదవి మాకే దక్కుతుందని ఆశపడిన వారికీ నిరాశనే మిగులిందని పలువురు చెపుతున్నారు. జిల్లాలో బిజెపి నాయకులను ఐక్యమత్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్న అని చెప్పుకునే వ్యక్తే పార్టీని బలహీన పర్చాదని, ఆరోపణలు వస్తున్నాయి, వివిధ పార్టీలు మారిన వారు బిజెపిలో పోసగడం అసాధ్యం అని పరిశీలకులు పేర్కొన్నారు. బీజేపీ ఏ సెంటిమెంట్ తో ముందుకు వెళ్తుందో కానీ జిల్లాలో బిజెపి వర్గపోరుతో అయోమయం ఏర్పడింది. వికారాబాద్ బిజెపి కీ కాలం కలిసి రావడం లేదా నాయకులు కలిసి పనిచెయ్యడం లేదనేది నగ్నసత్యం.

నాయకులది ఎవరి దారి వారిదే అన్న చందంగా మారింది. గ్రూప్ రాజకీయాలను పెంచిన వ్యక్తి మళ్ళీ అందరిని ఒక్కటిగా చేస్తాను అని చెప్పుకోవడం అస్యాస్పదం, ఇతర పార్టీల్లో కొనసాగే కొందరు హిందూ భావజాలం గల వ్యక్తులు కాంగ్రెస్, టీఆర్ ఎస్ పార్టీల నుండి బిజెపిలో చేరాలని కేంద్రం నిదులే స్థానిక సంస్థల అభివృద్ధికి కేటాయింపులు, ప్రధాని మోదీ పనితీరుకు ఆకర్షతులై నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీలో ఇటీవల జరిగిన సంఘటనలు చూచి విరమించుకున్నట్లు తెలిసింది. ఎంపీ ఎన్నికల్లో దారూర్, కోటపల్లి, తాండూర్, బంటారం, పెద్దేముల్ మండలాల నుండి బిజెపిలో మాజీ ఎంపిపి, సర్పంచులు, ఇతర పార్టీ ల పదవుల్లో కొనసాగుతున్న వారు బిజెపిలో చేరారు. వారికీ ఎంపీ నిధులు కేటాయించడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుల కు నిధులు వెచ్చించడం విడ్డూరమని వాపోతున్నారు. ఎంపీ, సీనియర్ నాయకుల ఆలోచన విధానాలు మారకపోతే ఇటీవల గెలిచిన సర్పంచులు కూడా బిజెపిని వదులుతామణి తెలిపారు.

# నాయి బ్రాహ్మనుడే న్యాయ భ్రమ్మ

- మానవత్వానికి అద్దం పట్టిన సంఘటన
- భ్రమ్మ జ్ఞానము గుడి వంటిది - బ్రాహ్మణ మంత్రం ఉపాలయమే




**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి,జనవరిబీ4.**

నాయి బ్రాహ్మనుడే న్యాయ భ్రమ్మ అని ఎన్నో రుజువులు చరిత్ర పుటల్లో వ్రాయబడింది. మంచితనానికి, త్యాగానికి, సగటు మనిషి అవసరాన్ని అడగక ముందే గుర్తించిన ఋషి పుంగవుల్లో అత్రి, ధనవంత్రి, సుశృత మహర్షుల తరువాత తరమే వృత్తిపరంగా వైద్యం, క్షర వృత్తి గా చేపట్టిన నేటి మంగలి/నాయి బ్రాహ్మణ కూలంగా పిలుస్తున్నారు. మానవత్వానికి మారు పేరుగా అద్దం పట్టిన మగద సామ్రాజ్యం నుండి ఇప్పటివరకు ఆత్మ గౌరవంతో వృత్తినే నమ్ముకొని బ్రతుకుతున్న నాయిలు సహజ సేవాతత్ పరులు గా పేరుంది.

భ్రమ్మ జ్ఞానము గుడి వంటిదని శాశ్వతంగా నిలుస్తుంది. బ్రాహ్మణ మంత్రం ఉపాలయమే అది అవసరాన్ని బట్టి బ్రతుకు దేరువును ఎంచుకునే వీలుందని ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లా తొర్మామిడి గ్రామంలో గత 20 రోజులుగా ఒక గుర్తు తెలియని వృద్ధుడు గ్రామ అంతర్గత దారులను శుభ్రం చేస్తూ కనిపించాడు.ఆయన ఎవరినీ డబ్బులు యాచించ లేదు, ఎక్కువ సమయం మౌనంగా, తన పని తాను చేస్తూ, ఎవరైనా పిలిచి ఇచ్చిన భోజనం మాత్రమే తీసుకునేవాడు. సహజ సిద్ధంగా ఆ వృద్ధుని తల జుట్టు, గడ్డం చాలా పెరిగిపోయాయి. ఈ విషయం నిత్యం వీధుల్లో తిరుగుతున్న అపరిచిత వృద్ధున్ని గమనించిన గ్రామ యువకులు మంగళి వెంకట్, మంగళి జనార్ధన్ మానవత్వంతో ముందుకు వచ్చారు. వారు ఆ వృద్ధుని తల జుట్టు, గడ్డాన్ని శుభ్రంగా కత్తిరించి, గౌరవంగా పంపించారు.ఈ చిన్న ప్రయత్నం గ్రామంలో మానవత్వం ఇంకా బతికే ఉందని మరోసారి నిరూపించింది.

డబ్బుకన్నా దయ ముఖ్యం, మాటలకన్నా సహాయం గొప్పదని చెప్పే ఈ ఘటన తొర్మామిడి గ్రామంలో జరిగింది. ఈ ప్రేరణను ఆదర్శంగా తీసుకొని మనిషి సాటి వారికీ సహాయం చేయాలనే సందేశాన్ని గుర్తుచేసిన యువకులను గ్రామస్థులు అభినందించారు.

# వెనుజులపై అమెరికన్ దాడిని ఖండించండి.

- స్వతంత్ర దేశం పై అమెరికా పెత్తనం ఏమిటి
- ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి
- ఇందన నిక్షపాల కోసమే దాడి
- వెనిజులా నుంచి అమెరికన్ సైన్యం వెనుకకు పోవాలి.




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి :4**

**CITU జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్.**

ఈరోజు జహీరాబాద్ శ్రామిక్ భవన్ నుంచి తహసీల్దార్ రోడ్ వరకు వెనుజులపై అమెరికా దాడినీ నిరసిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగినది.

ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ వెనిజులపై దాడిని ప్రపంచం మొత్తం ఖండించాలని, ఒక స్వతంత్ర దేశం పై అమెరికా పెత్తనం ఏమిటి అని ప్రశ్నించారు, టెర్రరిస్టుల కంటే భయంకరంగా అమెరికన్ సైన్యం వివహరించిందని, ఒక దేశ అధ్యక్షుడు భవనంపై రాత్రిపూట దాడి చేసి, ప్రజల అధ్యక్షుడిని అతని భార్యని కిడ్నాప్ చేయడం ఏమిటి అన్నారు. ఇలాంటి పనికి అమెరికాకు ఎవరు హక్కు ఇచ్చారని ఆయన అన్నారు, దీనిని అన్ని దేశాలు తీవ్రంగా ఖండించాలనీ అన్నారు. అమెరికన్ సామ్రాజవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలనీ, గత అనేక సంవత్సరాల నుంచి వెనుజుల దేశాన్ని స్వాధీనం చేసుకోవాలని, తమ చెప్పు చేతిలో ఉంచుకోవాలని అమెరికా కోరుకున్నదని, వెనుజులలో ప్రపంచంలోనే ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను అమలు చేస్తున్న దేశమని, అది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నదని ఆయన అన్నారు. వెనిజులలో ఇంధన నిక్షపాలు గనినీయంగా ఉన్నాయని, ఇంధనం పైన పెత్తనం కోసమే అమెరికన్ దాడి చేసిందని ఆయన అన్నారు, ఇప్పటి వరకు వెనుజుల అధ్యక్షులు భార్య ఎక్కడ ఉందో కూడా ప్రకటన చేయలేదని ఆయన అన్నారు, అధ్యక్షుడిని, ఆయన భార్యను వెంటనే మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. ఐక్య రాజ్య సమితి జోక్యం చేసుకోవాలని కోరారు. వెనిజుల నుంచి అమెరికన్ సైన్యం వెంటనే వెనుకకు పోవాలని ఆయన అన్నారు, అమెరికన్ దాడిని భారత దేశం, ప్రజలందరూ, సంఘాలు, పార్టీలు ఖండించాలని పోరాటంలోకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్, నారాయణ, సందీప్ రెడ్డి, గుండప్ప, మొగులయా తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మున్సిపాలిటీపై రెండో సారి గులాబీ జెండా ఎగురవేద్దాం...... పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.



**తెలుగు వెలుగు జనవరి 4**

బలమైన నాయకత్వం, క్యాడర్,ప్రజా బలం ఉన్న శంకర్ పల్లి మున్సిపాలిటీలో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం వైభవ్ కన్వేషన్ లో జరిగింది.మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలాన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయలేదన్నారు.మున్సిపాలిటీ లలో అనేక సమస్యలు నెలకొన్నాయని,వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపటం లేదన్నారు. శంకర్ పల్లి మునిసిపల్ పరిధిలో రోడ్లు అద్వానంగా తయారు అయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపే ద్వే?యంగా ముందుకు సాగాలన్నారు. వార్డుల వారిగా పార్టీనీ బలోపేతం చేయాలనీ సూచించారు. త్వరలో మునిసిపల్ పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కే నారాయణ, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బిసొల్లా శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ ప్రభు గౌడ్,సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాల కృష్ణ,ఏజాస్,వేణుగోపాల్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికుల సేవలు ప్రశంసనీయం...

- నేనేమన్నా వెంకటరమణ రామకృష్ణ విధి సంక్షమ సంఘం అధ్యక్షలు జనంపల్లి పురేందర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా చూస్తున్న పరిశుద్ధ కార్మికుల సేవలు ప్రశంసనీయమని రామకృష్ణ వీధి సంక్షమ సంఘం అధ్యక్షలు జనంపల్లి పురందరెడ్డి పేర్కొన్నారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షలు జె పురంధర్ రెడ్డి కార్యదర్శి రాంచంద్రావు మాట్లాడారు. గత 40 సంవత్సరాల నుంచి కాలనీలో వివిధ అభివృద్ధి పనులు ఎంతో విజయవంతంగా నిర్వహిస్తున్నాం మా కాలనీలో పనిచేసే వివిధ కార్మికులను ప్రతి సంవత్సరం శాలువాతో సన్మానించి మెమొంటం నగదు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. అలాంటి కార్మికులను మేము సన్మానించడం మాకు ఎంతో అదృష్టంగా గౌరవంగా భావిస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్ చంగల్రెడ్డి శ్రీధర్ రావు లక్ష్మనారాయణ శ్రీనివాస్ రెడ్డి సూర్యనారాయణ కిషోర్ పురుషోత్తం కె.వి. రావు రవి కిరణ్ నరేందర్ రెడ్డి సునీల్ పటేల్ రాఘవేందర్ ప్రత్యేకంగా కిరణ్ పంతులుగారు విచ్చేసి కేక్ కట్ చేసి అధ్యక్షలు కార్యదర్శి కార్మికులకు అందజేశారు.

# కెనాల్ రోడ్డు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**



కాకినాడ-రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు అనపర్తి పరిధిలో రూ.7 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ముఖ్యంగా రోడ్డుకి ఇరుపక్కల ఎత్తు ఉండటంతో వర్షాలు, తుఫాను సమయంలో మీరు రోడ్డుపై నిలిచిపోయి రోడ్లు పాడై పోతున్నాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి కెనాల్ రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ, పోలీస్ అధికారులు సమన్వయం చేసుకొని గ్రామ పరిధిలో రోడ్డుకి ఇరువైపులా ఎక్కడైతే ఎత్తు ఉందో వాటిని తొలగించే చర్యలు తీసుకుంటే రోడ్డు పాడవకుండా ఉంటుందని చెప్పారు.రోడ్ నిర్మాణం జరిగిన తర్వాత నాణ్యతతో ఉండే విధంగా ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఆహుతులను ఆకట్టుకున్న పసర్లపాటి ప్రవచనం



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(త్యాగరాజు ఆరాధనోత్సవాలు,అనపర్తి):**

అనపర్తి టిటిడి కళ్యాణ మండపం లో శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ త్యాగరాజు ఆరాధనోత్సవాలు లో భాగంగా మూడో రోజు ఆదివారం బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం ఇవ్వడం జరిగింది. శ్రీనివాస బంగారయ్య శర్మ ఆదిశంకరులు శ్రీ శృంగేరి శారదా పీట వైభవం అనే అంశం పై నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచనం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.అనేక చోట్ల రహస్యాలు, బ్రహ్మ ముహూర్తం యొక్క ప్రాముఖ్యత, శ్రీశైలం వంటి పుణ్యక్షత్రాల చరిత్ర, సమకాలీన సామాజిక అంశాలపై కూడా శ్రీనివాస బంగారయ్య శర్మ ప్రతి ఒక్కరికి అర్థం అయ్యే రీతిలో ప్రవచనాలను అందించడం జరిగింది.కాగా నేత్ర వైద్యులు డాక్టర్ తేతలి వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా పడాల మేఘ సుందర్ రెడ్డి అతిథిగా పాల్గొనగా ప్రముఖ నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలంపూడి ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకట మునీశ్వర రెడ్డి,సభ్యులు తాడి శ్రీనివాసరెడ్డి, తమలంపూడి వీర్రాఘవ రెడ్డి, చీకట్ల కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

తెలుగు-వెలుగు

సోమవారం జనవరి 5, 2026

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

» దర్శనానికి మూడు గంటల సమయం
» కోడె మొక్కులు చెల్లించి.. స్వామిని దర్శించుకున్న భక్తులు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకునే భక్తులు ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ తెల్లవారుజాము నుండే భక్తులు తలనీలాలు సమర్పించి,పుణ్య స్నానాలు ఆచరించి కోడె మొక్కు చెల్లింపుకై గంటల కొద్ది కోడెల క్యూ లైన్ లో నిల్చోని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ధర్మ దర్శనం, శీఘ్రదర్శనం, స్పెషల్ దర్శనం, క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశారు.

# దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో కొలువైన శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి మాఘ అమావాస్య జాతర ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న సందర్భంగా జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బ రాజన్న జాతర భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని, గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలకు అద్దం పట్టే ఈ జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు. వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తా

- ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు వసతులు
- మాజీ జెడ్పీటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి.



**తెలుగు వెలుగు : చేవెళ్ల,జనవరి 4 :**
చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాజీ జెడ్పీటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని రచ్చబండ వెనకాల తన సొంత నిధులు 22 లక్షల రూపాయలతో మినీ హాల్ కు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మినీ హాల్ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు, మహిళలు వేద పారాయణం, విజయదశమి, ఉగాది ఉత్సవాల సందర్భంలో భజన, దుర్గామాత మాల ధరించిన భక్తులకు, ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చేవెళ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో చేవెళ్ల మున్సిపల్ పరిధిలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జె. లక్ష్మారెడ్డి, నాయకులు అనంతరెడ్డి, నరసింహారెడ్డి, బేగరీ వెంకటేష్, చాకలి కృష్ణ, కె. మల్లారెడ్డి దేవర వెంకటరెడ్డి, తలారి యాదయ్య, పొట్ట దయాకర్, దండు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# స్థితప్రజ్ఞ కలిగి ఉండడమే వివేకవంతుని లక్షణం



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 4:**
సుఖాలకు సుఖింపక, దుఃఖాలకు దుఖింపకుండా స్థిత ప్రజ్ఞ కలిగి ఉండడమే వివేక వంతుని లక్షణమని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ వ్యాఖ్యానించారు. జహీరాబాద్ పట్టణం మహేంద్ర కాలనీ గోదాసమేత శ్రీ వెంకటేశ్వర మందిరం లో ఆదివారం నాడు 188వ నగర సంకీర్తన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. భౌతిక ప్రపంచంలో మంచి, చెడు ఎదో ఒకటి తప్పనిసరిగా జరుగుతూనే ఉంటుందని, ఈ పరిణామాల పట్ల కలత చెందక పోవడమే ఉత్తమమైన మార్గమని వెల్లడించారు. సదా కృష్ణ భక్తిలో లీనమై, కృష్ణ భక్తి భావనలో స్థిరమైనట్టి వారికి కర్మానుసారంగా జరిగే ఎలాంటి క్రియలైనా తట్టుకొనే శక్తి ఉంటుందని పేర్కొన్నారు. మంచి చెడులను ప్రశంసించడం గాని, ద్వేషించడం గాని చేయకుండా ఉండడం సంపూర్ణ జ్ఞాన సిద్ధికి మార్గం చూపుతుందని వివరించారు. అంతకు ముందు జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో భక్తులు హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల వారి ప్రార్థన, కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలోకాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హుగ్గెల్లిలో ఘనంగా 153వ పల్లె సంకీర్తన ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆదివారం ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 153వ పల్లె సంకీర్తన అట్టహాసంగా జరిగింది. గ్రామ ఆంజనేయ స్వామి మందిరం నుండి ప్రారంభమైన పల్లె సంకీర్తన శోభాయాత్ర గ్రామ వీధుల్లో కలియ తిరుగుతూ జరిపారు. హరినామ సంకీర్తన తో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో వెలసిల్లింది.

# జాగృతిలోకి గంగాధర మండల బిజెపి నాయకుడి చేరిక.



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 4**
కరీంనగర్ లో జాగృతి జిల్లా కార్యలయంలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో గంగాధర మండల ఇంచార్జ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్ ఆధ్వర్యంలో గంగాధర మండలానికి చెందిన బిజెపి యువమోర్చ నాయకులు అలిశెట్టి అజయ్, గాజుల శివకృష్ణ కవిత నాయకత్వం పట్ల విశ్వాసంతో జాగృతి లో చేరడం జరిగింది. జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవిత రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న కృషిని చూసిన తరువాత కవిత నాయకత్వం పట్ల నమ్మకంతో యువకులు పెద్దఎత్తున జాగృతిలోకి చేరుతున్నారని అన్నారు. కవిత ఈ రాష్ట్రంలో ఏ సమస్యను లేవనెత్తిన దానికి ప్రజలనుండి సంపూర్ణ మద్దతు వస్తుందని కవిత ప్రస్తావన చేసిన అంశాల మీదనే ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీలో చర్చ జరుగుతుందని ఈ రాష్ట్రంలో జాగృతి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం , పాలకపక్షం ఒకటైన సంగతి తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారనీ , కృష్ణ జలాల మీద అసెంబ్లీలో జరుగుతున్న చర్చలలో ప్రధాన ప్రతిపక్షం పాలుపంచు కోకాపోవడంతో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కమీషన్స్ కోసమే అరాట పడుతున్నట్లు ప్రజలు మాట్లాడు కుంటున్నారనీ , కవిత జనం బాటలో భాగంగా గత రెండు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాకు రెండు రోజుల చొప్పున తిరుగుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షరాలు అక్కం శివరాణి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బసవేణి రాజేందర్, యువజన నాయకుడు హుస్నాబాద్ రాజ్ కుమార్, బండ రమేష్, గుంజపడుగు పవన్ కుమార్, జంగా అపర్ణ సాగర్, పోతన రూప తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశం ఘనంగా నిర్వహణ

- యువతే బహుజన రాజ్య సాధనకు పునాది ఉ బీఎస్పీ నేతల స్పష్టీకరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ జనవరి 4**
హైదరాబాద్ నగరంలోని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అధ్యక్షతన బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ ముఖ్య నేతలు, జిల్లా అధ్యక్షులు, ఇంచార్జీలు, రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశానికి ప్రాధాన్యతను చాటారు.
తెలంగాణలో బీఎస్పీ పార్టీని మరింత బలోపేతం చేయడం, బహుజన వర్గాల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రానున్న రాజకీయ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించడం, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బహుజన ఉద్యమాన్ని విస్తరించడంపై నేతలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.
ఈ సమావేశంలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సెంట్రల్ కోఆర్డినేటర్లు అతార్ సింగ్ మరియు సురేష్ ఆర్యలను పార్టీ నేతలు ప్రత్యేకంగా సన్మానించారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ, బహుజన ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు గాను ఈ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం కరతాళ ధ్వనులతో మార్మోగింది.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి, సెంట్రల్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ మాట్లాడుతూ
బహుజన్ సమాజ్ పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే బాధ్యత యువత భుజాలపైనే ఉందని స్పష్టంగా తెలిపారు. తెలంగాణలో బహుజన రాజ్య సాధన యువత వల్లనే సాధ్యమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీఎస్పీ సిద్ధాంతాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలు గ్రామగ్రామానికీ చేరాలంటే యువత ముందుండి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.
అదేవిధంగా బీఎస్పీ అధినేత్రి బెహన్ జీ మాయావతి పిలుపునందుకొని నిర్వహించిన జనకల్యాణ్ దివాస్ కార్యక్రమం గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రానికి పార్టీ నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసిన వ్యక్తి కేవలం యువకుడైన పల్లె ప్రశాంత్ మాత్రమేనని ఆయన వెల్లడించారు. పార్టీ పట్ల పల్లె ప్రశాంత్ చూపిన అంకితభావం, నిబద్ధత, కష్టపడి పని చేసే తత్వం ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి యువ నాయకులను పార్టీ అధినాయకత్వం తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు.
తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య మాట్లాడుతూ
బీఎస్పీ పార్టీకి జనకల్యాణ్ దివాస్ అత్యంత కీలకమైన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బహుజనుల సమస్యలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయవచ్చని అన్నారు. జనకల్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన పల్లె ప్రశాంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పనిచేయాలని ఆకాంక్షంచారు.
బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ
తెలంగాణలో బీఎస్పీ పార్టీని బలపరచడంలో యువత కీలక పాత్ర పోషించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. యువత ముందుకు వచ్చి బాధ్యతలు తీసుకుంటేనే బహుజనుల రాజ్యం సాధ్యమవుతుందని అన్నారు. ఈ క్రమంలో పల్లె ప్రశాంత్ యువతకు ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొంటూ, పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు.
ఈ సమావేశంలో పల్లె ప్రశాంత్‌ను అభినందించిన వారిలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్లు బాలయ్య, దయానందరావు, నిషాని రామచంద్రం, చంద్రశేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, తెలంగాణలోని పలు జిల్లాల ఇంచార్జీలు, జిల్లా అధ్యక్షులు తదితరులు ఉన్నారు.
మొత్తంగా ఈ సమావేశం బీఎస్పీ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, తెలంగాణలో బహుజన ఉద్యమాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లే దిశగా కీలకంగా నిలిచిందని నేతలు అభిప్రాయపడ్డారు.

# కరాటే పోటీల్లో సత్తా చాటిన కౌకూర్ విద్యార్థులు

- మాస్టర్ రమేష్ శిక్షణలో రణవీర్, శ్రేయస్‌లకు స్వర్ణ పతకాలు







**తెలుగు వెలుగు దిన పత్రిక మల్కాజిగిరి మండల ప్రతినిధి**
హైదరాబాద్ నగరంలోని ఎల్బీ ఇండోర్ స్టేడియం వేదికగా నేడు నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కౌకూర్‌కు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి ఘన విజయాలు సాధించారు.
విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ దూ ఇండియా వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్ మరియు ముఖ్య నిర్వాహకుడు బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్విటేషనల్ 30వ ఓపెన్ టు ఆల్ స్టైల్ ఛాంపియన్‌షిప్ ఉ 2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లతా రాజా ఫౌండేషన్ చైర్మన్ కె.కె. రాజా ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రోత్సహించారు.
ఈ పోటీల్లో కౌకూర్ ప్రాంతానికి చెందిన లిరణవీర్ అండ్ శ్రేయస్ స్పోర్ట్స్ స్టూడియోలి విద్యార్థులు, లిమాస్టర్ రమేష్‌లి మార్గదర్శకత్వంలో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. మాస్టర్ రమేష్ అందించిన కఠిన శిక్షణ, క్రమశిక్షణే ఈ విజయాలకు ప్రధాన కారణమని నిర్వాహకులు ప్రశంసించారు.
ముఖ్యంగా వెపన్స్ విభాగంలో విద్యార్థులు బి. రణవీర్‌లి మరియు లిబి. శ్రేయస్‌లి అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతకాలులి సాధించి కౌకూర్‌కు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను మాస్టర్ రమేష్‌తో పాటు టోర్నమెంట్ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.
ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలిచి, కౌకూర్ ప్రాంతంలో కరాటేకు మరింత గుర్తింపు తీసుకొస్తాయని క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు.

# భీమేశ్వరాలయం పక్కన అపచారం

- గెస్ట్ హౌస్ నెంబర్ 2 లో మేక బలి.. నిర్లక్ష్యం ప్రదర్శించిన ఆలయ అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాలు
- నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఈవో చర్యలు తీసుకోవాలని డిమాండ్





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాయంగా రూపదిద్దుకున్న భీమేశ్వర స్వామి ఆలయం పక్కనే ఆదివారం అపచారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... భీమేశ్వర ఆలయం పక్కన గెస్ట్ హౌస్ నెంబర్ 2 ను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులు తీసుకోవడం జరిగింది.విఐపిలకు కేటాయించిన మాదిరిగానే వారికి కూడా రూమును కేటాయించారు. కానీ అందులో బహిరంగంగా మేకను బలి ఇచ్చి, మాంసం వండడానికి ప్రయత్నిస్తున్న సమయంలో విషయం బయటకు పొక్కి వెలుగులోకి రావడంతో ఆలయ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడింది. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి కూతవేటు దూరంలో శంకర మఠం పక్కన బహిరంగంగా మేక బలి చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని భక్తులు మండిపడ్డారు.పవిత్రంగా తయారు చేసే లడ్డు, పులిహోర తయారీ కేంద్రం పక్కనే, బహిరంగంగా మాంసం కోయడమేంటని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయ పరిసర ప్రాంతాల్లో జంతు బలి నిషేధమున్న, ఆ నిషేధాజ్ఞలని పట్టించుకోకుండా ఆలయ అధికారులు తుంగలో తొక్కుతున్నారని హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. సంబంధిత అధికారులపై ఆలయ ఈవో వెంటనే చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయమై ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ కుమార్ ను వివరణ కోరగా తమకు విషయం తెలిసిన వెంటనే సిబ్బందితో హుటాహుటిన గెస్ట్ హౌస్ వద్దకు వెళ్లి వారిని ఖాళీ చేయించి పంపించడం జరిగిందని,ఇలాంటి సంఘటనలు జరగకుండా మున్ముందు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు.

# చిన్నచింతకుంట గ్రామంలో నిరుపేదలకు 10 రేషన్ కార్డులను పంపిణీ చేసిన

– సర్పంచ్ సరిత మహేష్ గౌడ్ ఉప సర్పంచ్ వజ్జ పెంటయ్య
– గ్రామపంచాయతీవార్డు సభ్యులు





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 4**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని చిన్న చింతకుంట గ్రామంలో కొత్తగా మంజూరైన నిరుపేదలకు10 రేషన్ కార్డులను పంపిణీ చేసిన చిన్నచింతకుంట గ్రామ సర్పంచ్ ప్యాటసరిత మహేష్ గౌడ్. ఉప సర్పంచ్ వజ్జా పెంటయ్య గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఉన్నంతవరకు తెలంగాణ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి పరిపాలనలో నిరుపేదలకు అండగా ఉంటూ వారికి ఎన్నో అభివృద్ధి పనులు చేయాలని సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా తాను పదివి బాధ్యులను చేపట్టినప్పటి తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ పరిపాలన చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ వేయమని ఉద్దేశంతోనే మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు గత బి.ఆర్.ఎస్ చేసినటువంటి ఒడిదుడుకుల స్వార్థపర పరిపాలనవలనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాల స్థానిక సంస్థ ఎన్నికల వ్యవధి వచ్చింది అంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసినటువంటి కుటుంబ పరిపాలన వలననే స్థానిక సంస్థ ఎన్నికలకు వ్యవధి అయిందని ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గత బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని కోట్ల అప్పుల ఉబ్బిలో పూడ్చిందని కేవలం వారి ఆస్తులను కాపాడుకోవడం కోసమే గత పది సంవత్సరాల పరిపాలన జరిగిందని వారి పరిపాలనలో జరిగినటువంటి అక్రమ ఆస్తులను నేడు ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి అక్రమ చరిత్రలను బయటపెడుతున్నారని ఉద్దేశంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ పై లేని పోనీ ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఇకనైనా తామ పరిపాలనలో ఏమి చేశాము అనేది వారికి అర్థం కావాలి తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేతలు తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేద్దాము అనే ఉద్దేశం కాకుండా తాము ఆస్తులను సంపాదించుకునే విధంగానే 10 సంవత్సరాల పరిపాలన సాగిందని వారు తెలియజేశారు చిన్న చింతకుంట గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గానికి సహకరిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే ప్రయత్నమే చేస్తామని గ్రామంలోని ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సకాలంలో తీర్చగలమని ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేసి గ్రామ పరువు ప్రతిష్టలను భంగపరిచే విధంగా ప్రతిపక్ష నాయకులు చేయవద్దని గ్రామ అభివృద్ధి ధ్యేయమే తమ ధ్యేయంగా భావించి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలబడి గెలుపొందామని చిన్న చింతకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ సరితమహేష్ గౌడ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ వజ్జ పెంటయ్య నాయకులు నర్సింహారెడ్డి, వార్డు సభ్యుడు ఎంబారి నర్సింలు, గాయత్రి యాదగిరి, డీలర్ రవిగౌడ్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధం.

**– యం. యల్ ఏ మేడిపల్లి సత్యం**



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 4**
ూఖూా డైరీ ని కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గత 80 సంవత్సరాలుగా కృషిచేస్తున్న సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అని, రాబోయే కాలంలో ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందని తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో కరీంనగర్ జిల్లాను మొదటి స్థానంలో నిలుపడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు పిన్నింటి తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి సుభాష్ మరియు సీనియర్ నాయకులు నారాయణ స్వామి, దేవేందర్ రావు,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులు భిన్నంగా ఆలోచిస్తేనే రాణిస్తారు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 4:**



విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో విభిన్న ధోరణిలో సృజనాత్మకంగా ఆలోచించి ఆచరణలో పెడితేనే ఉన్నతంగా రాణిస్తారని నేషనల్ గ్రీన్ క్రాప్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ విద్యాసాగర్, పెద్దపెల్లి జిల్లా ఎన్జిసి కోఆర్డినేటర్ అంజన్ కుమార్ అన్నారుఅబశ్రీశ్రీ. రామగుండం ఎన్టిపిసి జెడ్పి ఉన్నత పాఠశాలలో వేస్ట్ టు వెల్త్ కార్యక్రమంలో భాగంగా 8 మండలాల ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచగా.. కేజీబీవీ అంతర్గం పాఠశాలకు ప్రథమ బహుమతి, ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జెడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలలు ద్వితీయ బహుమతి పొందాయి. జెడ్పిహెచ్ఎస్ మల్యాల, బసంత్ నగర్ పాఠశాలలకు తృతీయ బహుమతి, టీజీఎంఎస్ లింగాపూర్ పాఠశాలకు ప్రత్యేక బహుమతి లభించింది. ముఖ్య అతిథిగా రామగుండం మండల ఎంఈఓ జింక మల్లేశం, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జి.జయరాజు పాల్గొని బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి డీవో ఆధ్వర్యంలో ఎన్జీసీ కోఆర్డినేటర్ జి.అంజన్ కుమార్ నిర్వహించగా.. ఎన్జీసీ స్టేట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, డిసిపి సెక్రటరీ ఎం.నరేష్, గోలి కృష్ణ, రమేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్కనగర్ డివిజన్ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

– సంఘ ఐక్యతతోనే సమాజ అభివృద్ధి
ఉ ఎంపీ ఈటల రాజేందర్





**తెలుగు వెలుగు ప్రతినిధి ఉప్పల్ జనవరి 4**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిల్కనగర్ డివిజన్‌లో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా, సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శాసనసభ మాజీ సభ్యులు బేతి సుభాష్ రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తడూరి శ్రీనివాస్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.
కార్యక్రమానికి పద్మశాలి సంఘానికి చెందిన పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సంప్రదాయ పద్ధతుల్లో అతిథులను ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.
ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ ఈటల రాజేందర్ "క్యాలెండర్ అనేది కేవలం తేదీలను చూపించే పుస్తకం మాత్రమే కాదు. అది ఒక సంఘం ఉనికికి, ఐక్యతకు, గుర్తింపుకు ప్రతీక. ప్రతి ఇంట్లో క్యాలెండర్ కనిపిస్తే ఆ సంఘం జీవించి ఉందన్న సంకేతం" అని అన్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పద్మశాలి సమాజం ఆర్థికంగా, సామాజికంగా ఎంతో బలంగా ఉండేదని, సమాజానికి శ్రమ, నైపుణ్యం, నాగరికతను అందించిన వర్గంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని గుర్తుచేశారు.
కాలక్రమంలో మిషన్ల ప్రవేశంతో సంప్రదాయ వృత్తులు దెబ్బతిన్నాయని, అందువల్ల కొంతమంది కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడ్డాయని తెలిపారు. అయినప్పటికీ పరిస్థితులకు లొంగకుండా పట్టుదలతో చదువుకొని ఉద్యోగాలు సంపాదించి, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడి సమాజానికి మంచి పేరు తెచ్చిన వారు అనేకమంది ఉన్నారని ప్రశంసించారు.
సమాజంలో ఇంకా పేదరికంలో ఉన్న కుటుంబాలను, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను, చదువుకు దూరంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అండగా నిలవాలని సంఘ సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు. "ప్రభుత్వం సహాయం చేసినా ఇంకా చాలా మంది దీనమైన జీవితాలు గడుపుతున్నారు. అలాంటి వారికి మన సంఘం, మన ఐక్యత మీరు ఒంటరివారు కాదని, మేమంతా మీ వెంటే ఉన్నామని భరోసా ఇవ్వాలి. వారిని కుటుంబ సభ్యుల్లా ఆదరించాలి" అని సూచించారు.
అలాగే పద్మశాలి సమాజానికి స్మశాన వాటిక అవసరం ఉందన్న అభ్యర్థనపై స్పందిస్తూ, తగిన స్థలం అందుబాటులో ఉంటే తన వంతు ప్రయత్నంగా ప్రభుత్వ స్థాయిలో కృషి చేసి వాటి కేటాయింపుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎక్కడ ఆపద ఉన్నా, అవసరం ఉన్నా తాను ఎప్పుడూ పద్మశాలి సమాజం వెంట ఉంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.
శాసనసభ మాజీ సభ్యులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పద్మశాలి సంఘాలు చేపడుతున్న సంక్షమ కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. సంఘ ఐక్యత ఉంటే ఏ సమస్యనైనా ఎదుర్కోవచ్చని, యువతను చదువు, ఉపాధి వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సంక్షమం కోసం సంఘాలు చురుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పద్మశాలి సమాజం విద్య, ఉపాధి రంగాల్లో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షంచారు.
ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, చిల్కనగర్ డివిజన్ ప్రెసిడెంట్ దత్తసాయి, ఫణిందర్, సంపత్తో పాటు పలువురు ముఖ్య నాయకులు, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.
మొత్తంగా ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పద్మశాలి సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తూ, రాబోయే రోజుల్లో సంక్షమ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు ప్రేరణనిచ్చిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# లఘుచిత్ర నిర్మాణంలో సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 04:**



లఘు చిత్ర నిర్మాతలు, దర్శకులు వ్యక్తిగత నియంత్రణతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పలువురు పేర్కొన్నారు. నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్మించిన ꞉అబ్బా!.. మీరేది క్లారిటీగా చెప్పరా?꞉ అనే హాస్య లఘుచిత్రాన్ని శనివారం గోదావరిఖని నిరీక్షణ న్యూస్ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, గోదావరి కళాసంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కాసిపాక రాజమౌళి, సీనియర్ కళాకారులు సిరిపురం శ్రీనివాస్ అతిధులుగా హాజరై చిత్రాన్ని డిజిటల్ గా రిలీజ్ చేసి, నిరీక్షణ న్యూస్ యూట్యూబ్ ఛానల్ లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హాస్య లఘుచిత్రం ఎలాంటి అశ్లీలత లేకుండా ఎంతో నవ్వించిందన్నారు. ఈ లఘుచిత్రంలో నటించిన శ్రీచంద్ పేరబత్తిన, శాంతి నిరీక్షణ, జాన్ ఈవెన్ మంచి హాస్యాన్ని పండించారన్నారు. దర్శకుడు చంద్రపాల్ గతంలోలాగానే మంచి హాస్య లఘుచిత్రాన్ని అందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో లఘుచిత్రంలో లీడ్ రోల్ చేసిన నటి శాంతి నిరీక్షణ, మేజిక్ రాజా, చంద్రపాల్, బెన్ని, లెన్ని తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 4**
వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఈ రోజు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. గ్రామంలోని గౌడ సంఘానికి చెందిన పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. సంఘ భవిష్యత్ కార్యాచరణ, గ్రామంలో గౌడ కులానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సమావేశంలో సంఘ సభ్యుల సమ్మతితో అధ్యక్షుడిగా దూలం కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా దూలం శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా దూలం సురేష్ గౌడ్, కార్యదర్శిగా దూలం వెంకటేష్ గౌడ్ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా దూలం గోపి, మడ్డి గోపి, దూలం కిరణ్, దూలం రంజిత్, దూలం మహేందర్, దూలం అజయ్లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానం చేశారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూ మల్లారెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఎప్పటి నుంచో ఐక్యతతో ముందుకు సాగుతుందని, అదే సంప్రదాయం కొనసాగిస్తూ నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో సంఘం కీలక పాత్ర పోషించాలని, ముఖ్యంగా పేద కుటుంబాలు, నిరుపేద విద్యార్థులు, ఉపాధి లేని యువతకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. చదువుకు దూరంగా ఉన్న పిల్లలను ప్రోత్సహించడం, యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దూలం కనకయ్య గౌడ్ మాట్లాడుతూ తమపై ఉంచిన విశ్వాసానికి సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం ఐక్యతే తమ బలమని, అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. గ్రామంలోని ప్రతి గౌడ కుటుంబానికి సంఘం అండగా నిలుస్తుందని, ఎలాంటి సమస్య వచ్చినా కలిసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సంక్షమ రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఉపాధ్యక్షుడు దూలం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అధ్యక్షుడితో కలిసి సమిష్టిగా పనిచేస్తామని, యువతను సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వాములను చేస్తామని అన్నారు. గౌడ సంఘం పేరును మండల స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కోశాధికారి దూలం సురేష్ గౌడ్ మాట్లాడుతూ సంఘ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తామని, సభ్యుల సహకారంతో సంక్షమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుతామని తెలిపారు. కార్యదర్శి దూలం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సంఘ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, సభ్యుల సమస్యలను కార్యవర్గ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.
మొత్తంగా మల్లారెడ్డిపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు గ్రామంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, రాబోయే రోజుల్లో సంఘం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు పునాది వేసినట్లయిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# రెండవ డివిజన్ ఓటరు జాబితాను సరి చేయాలి.

– మున్సిపల్ కమిషనర్ కు కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ వినతి



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 4**
కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ డివిజన్ ఓటరు జాబితాకు సంబంధించి అనేక పొరపాట్లు , తప్పిదాలు జరిగాయని , వెంటనే ఇక్కడి డివిజన్ ఓటర్ జాబితాను సవరించడానికి తగిన చర్యలు చేపట్టాలని బిజెపి మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. డివిజన్లో తప్పుడుగా నమోదు చేసిన ఓటర్లను తొలగించాలని, రెండవ డివిజన్ సంబంధించిన ఓటర్లను మూడవ డివిజన్ లో కలిపిన విషయం లో , సవరణలు చేపట్టాలని అందుకు సంబంధించి నాలుగు ప్రధాన అంశాల పై, పూర్తి వివరాలను తెలియజేస్తూ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆదివారం రోజున నగరపాలక సంస్థలో నాలుగు వినతి పత్రాలను శ్రీనివాస్ సమర్పించారు.

# పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**తెలుగు వెలుగు న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వారావుపేట:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శాసనసభలో సమగ్రంగా, స్పష్టంగా, ప్రజల పక్షన గళమెత్తారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా రూపొందించిన ఈ బిల్లు ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీలే ప్రాథమిక శక్తికేంద్రాలు అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం కావాలంటే పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, పరిపాలనా అధికారాలు, నిర్ణయ స్వేచ్ఛ తప్పనిసరిగా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులోని ముఖ్య అంశాలను వివరించిన ఎమ్మెల్యే, ఈ బిల్లు ద్వారా
గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు చేరే విధానం బలోపేతం అవుతుందని,
సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర మరింత విస్తరిస్తుందని,
గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల పాల్గొనడం పెరుగుతుందని,



నిర్ణయాలలో వేగం పెరిగి పనులు ఆలస్యం కాకుండా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని వివరించారు.
ప్రత్యేకంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలు, అటవీ ప్రాంతాలు, దూర గ్రామాల పరిస్థితులను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అవసరాలను తీర్చడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.
అలాగే, పంచాయతీల ద్వారా అమలు చేసే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అవినీతి రహిత పాలన, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం ఈ సవరణ బిల్లుతో మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా పంచాయతీల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని జారె ఆదినారాయణ అన్నారు. ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాలు, రైతు సంక్షమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే స్థానిక సంస్థలకు అధికారం ఇవ్వాలని సూచించారు.
పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమైతేనే గ్రామాల్లో నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని, పట్టణాలకు వలసలు తగ్గుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ చట్ట సవరణ బిల్లు గ్రామ పాలనలో ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.
అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేసిన ఈ ప్రసంగానికి అసెంబ్లీలోని పలువురు సభ్యులు మద్దతు తెలిపారు. గ్రామీణాభివృద్ధిపై ఆయన చూపిన అవగాహన, అనుభవం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను సభ ప్రశంసించింది.
ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు కూడా తమ ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై ఆయన చేసిన ప్రసంగం గ్రామీణ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ఉందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ముస్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండె ప్రసాద్.

**తెలుగు వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.**
ఆమనగల్లు రానున్న ముస్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి సభ్యులు కండె హరిప్రసాద్. పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏవైనా ఆమనగల్లు ముస్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పట్టణంలోని మానస గార్డెన్ లో ఆదివారం ముస్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం బిజెపి పట్టణ అధ్యక్షులు కర్నాటి విక్రం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశానికి హరిప్రసాద్. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఆమనగల్లు ముస్సిపాలిటీ అభివృద్ధిలో వివక్ష చూపాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆమనగల్లు



ముస్సిపాలిటీ ఎన్నికల ఉనికి కోసం పోరాటాలు చేస్తున్నాయి తప్ప, ప్రజా సమస్యలు ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో వచ్చే బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ముస్సిపాలిటీ పరిధిలో 15 వార్డుల్లో గత బిజెపి పాలకవర్గం చేసిన అభివృద్ధి కళ్ళకు కనిపిస్తుందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు ముస్సిపాలిటిపై జ్ఞాపకం లేని ఈ నాయకులు ఇప్పుడు అసత్య ఆరోపణలకు, బిజెపి పాలకవర్గంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వాలు వేసిన శిలాఫలకాలు.. అలాగే ఉన్నాయి కానీ.. ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపించాలని కోరారు. పాలకవర్గం శక్తి మేరకు ఆమనగల్లు ముస్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేశారని హరిప్రసాద్ గుర్తు చేశారు. సమావేశంలో మాజీ ముస్సిపల్ చైర్మన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, నాయకులు, మాజీ కౌన్సిలర్లు గోరేటి నరసింహ, చెక్కల లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్, దుడ్డు కృష్ణ యాదవ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, తల్లోజు విజయకృష్ణ, ముక్తాల వెంకటయ్య, ఎర్రవోలు రాజు, మహేష్, గాజుల మల్లయ్య, దుసకంటి యాదయ్య, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, దేరంగుల రాజశేఖర్, రేవల్లి రాజు, బ్రహ్మం, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రశాంత్ ని అభినందించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 04**
హైదరాబాద్ లోని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అధ్యక్షతన రాష్ట్ర కార్యనిర్వాహక కమీటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హుజురాబాద్ అసెంబ్లీకి చెందిన సెంట్రల్ కోఆర్డినేటర్ లు అతార్ సింగ్ , మరియు సురేష్ ఆర్య ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సెంట్రల్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణలో బహుజన రాజ్య సాధన యువత వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ క్రమంలో బీఎస్పీ అధినేత్రి బెహన్ జీ మాయావతి పిలుపునందుకొని జనకళ్యాణ్ దివాస్



కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోనే నిర్దేశించిన లక్ష్యన్ని పూర్తిచేసింది కేవలం యువకుడైన పల్లె ప్రశాంత్ మాత్రమేనని తెలిపారు. బీఎస్పీ పార్టీ పట్ల పల్లె ప్రశాంత్ అంకితభావాన్ని పార్టీ అధినాయకత్వం గుర్తిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కో ఆర్డినేటర్ సురేష్ ఆర్య మాట్లాడుతూ బీఎస్పీ పార్టీకి జనకళ్యాణ్ దివాస్ చాల ముఖ్యమైనదని తెలిపారు. జనకళ్యాణ్ దివాస్ పూర్తి చేసిన పల్లె ప్రశాంత్ కి ప్రత్యేకంగా అభినందించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీని తెలంగాణలో బలపరచడానికి యువత ముందుకు వస్తుందని దానికి పల్లె ప్రశాంత్ ఉదహారణ అని చెప్పారు. పల్లె ప్రశాంత్ ని అభినందించిన వారిలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ లు బాలయ్య , దయానందరావు , నిషాని రామచంద్రం , చంద్రశేఖర్ ముదిరాజ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమీటీ సభ్యులు, తెలంగాణలోని పలు జిల్లాల ఇంచార్జిలు మరియు జిల్లాల అధ్యక్షులు ఉన్నారు.

# కొండాపూర్ లో ఈనెల 12న శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం.

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 4 రాజన్న సిరిసిల్ల జిల్లా**
కొండాపూర్ గ్రామంలోనీ శ్రీ గోదారంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఈనెల 12వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ పవిత్రమైన వేడుకకు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు
స్వామివారి క్షత్రంలో అత్యంత పవిత్రమైనదిగా



భావించే గరుడ లడ్డు ధర విషయంలో ఆలయ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది గతంలో 1500 రూపాయలుగా ఉన్న లడ్డు ధరను భక్తుల సౌకర్యార్థం 1000 రూపాయలకు కుదించినట్లు వెల్లడించారు స్వామివారి ప్రసాదం (లడ్డు) కావలసిన భక్తులు ముందుగానే క్యాషియర్ గొల్లపల్లి శ్రీనివాస్ ని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు
కళ్యాణ మహోత్సవం అనంతరం నిర్వహించే అన్నప్రసాద (భోజన) కార్యక్రమానికి దాతలు ఎవరైనా ముందుకు రావాలని కమిటీ సభ్యులు కోరారు దాతృత్వం చాటుకోవాలనుకునే వారు ఆలయ కమిటీని సంప్రదించి ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ మహేష్ చారికి పరామర్శ, ఆర్థిక సహాయం.

**తెలుగు వెలుగు ఎల్కతుర్తి జనవరి 04**
ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో



హనుమకొండ లోని ఓజస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారిని ఆంధ్రప్రభ జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు గోడిశాల అర్జున్ గౌడ్ పరామర్శించారు.ఈ సందర్భంగా మహేష్ చారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు ఆర్థిక సహాయంగా రూ.5,000లను అందజేశారు. అలాగే ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ జర్నలిజం రంగంలో క్రియాశీలకంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 4 రాజన్న సిరిసిల్ల జిల్లా**
ఈ నెల 21వ తేదీ వరకు గడువు
ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించనున్న పరిక్ష కోసం అర్హులైన విద్యార్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ టీజీఆర్ఈఐఎస్ గురుకులాల్లో 2026- 2027 విద్యా సంవత్సరంలో ఐదో తరగతిలో నూతన ప్రవేశానికి అలాగే ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి వచ్చే నెల (ఫిబ్రవరి) 22వ తేదీన ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారుప్రవేశ పరీక్ష



కోసం ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారుదరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన సర్టిఫికెట్లు
కుల ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు నెంబర్ పుట్టిన తేదీ సర్టిఫికేట్ ఫోటోలు కావాలి.

# గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అందుబాటులో అవసరమైన పుస్తకాలు,





## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**జనవరి 4, 2026:**
గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి గ్రంథాలయంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, సామాగ్రి సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పాఠకులకు, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వారాహి ఫౌండేషన్ బియ్యం వితరణ

## మృతి కుటుంబాన్ని పరామర్శించిన ఫౌండేషన్ ప్రతినిధులు
## ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలి
## ఫౌండేషన్ చైర్మన్ కుడికాల భాస్కర్,డైరెక్టర్ చిలుక మారి శ్రీనివాస్ విజ్ఞప్తి

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 04**
హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో అందేశ రమేష్ – భాగ్యలక్ష్మ దంపతుల కుమారుడు అభిరామ్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ గత 3 రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబాన్ని వారాహి ఫౌండేషన్ డైరెక్టర్ చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్,డైరెక్టర్లు పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ



చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన అందేశ రమేష్ – భాగ్యలక్ష్మ నిరుపేద కుటుంబం అని,ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని,అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు వారికి అండగా నిలిచి ఆర్థికంగా సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారాహి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుడికాల భాస్కర్,వారాహి ఫౌండేషన్ డైరెక్టర్ చిలుకమారి శ్రీనివాస్, వారాహి ఫౌండేషన్ డైరెక్టర్ జినుకల లక్ష్మణరావు పటేల్, ఇప్పకాయల సాగర్,మమునూరి ప్రవీణ్,తుని సమ్మయ్య,కొత్తూరి జీవన్,మాదుగుల సురేష్, సంఘాల రాజు,మైస కొమురయ్యా,ఎడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి గ్రామపంచాయతీ నూతన పాలక వర్గాన్ని సన్మానించిన పూసల సంఘం

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 4 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి**
ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని ఈరోజు అనగా ఆదివారం రోజున పూసల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులను మరియు గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడిన కొండ రమేష్ ను శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు ఈ సందర్భంగా నూతన సర్పంచ్ కొండ రమేష్ మాట్లాడుతూ పూసల సంఘశీ వారి స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ లేదని తమ దృష్టికి వచ్చినందని దాని వెంటనే



అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు తమ పాలకవర్గాన్ని అన్ని కుల సంఘాలు సత్కరించిన పూసల కుల సంఘ సభ్యులు కుటుంబ సభ్యులతో వచ్చి పూసల కుల సమక్షంలో సన్మానించడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో మౌలాలి డీసీ గోపాల్ రావు మర్యాదపూర్వక భేటీ..

**మేడ్చల్ మల్కాజిగిరి 04 జనవరి, తెలుగు వెలుగు న్యూస్**
మల్కాజిగిరి మౌలాలి సర్కిల్ ఉప కమిషనర్ శ్రీ గోపాల్ రావు గారు ఈరోజు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరస్పర అభివాదాలు చేసుకొని, ప్రాంత అభివృద్ధి, ప్రజా భద్రత అంశాలపై సౌహార్దపూర్వకంగా చర్చించారు.



# రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

**●అఖిలపక్ష కమిటీ డిమాండ్**

**రాయచోటి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 4**

రాయచోటి కేంద్రంగా 14 మండలాలను కలుపుకొని రాయచోటి నీ ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. రాయచోటి ఎన్జీవో హోమ్ లో ఆదివారం ఉదయం అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశమై అన్నమయ్య జిల్లా మూడుముక్కలైన తర్వాత రాయచోటికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడారు. మూడున్నర సంవత్సరాలు పాటు జిల్లా కేంద్రంగా కొనసాగిన రాయచోటి భవిష్యత్తును ప్రభుత్వం ఎటూ కాకుండా అగమ్య గోచరంగా చేసిందని రాయచోటికి జరిగిన ఘోరమైన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాయచోటిలో ఇప్పటికే కలెక్టర్ ఆఫీసు బంగ్లా ఎస్పీ ఆఫీసు బంగ్లా లతోపాటు సుమారు 70 రకాల ఆఫీసులు ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటి కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని అంతేకాకుండా జిల్లా కేంద్రం ఉందని భరోసాతో అన్ని వర్గాలు రంగాల ప్రజలు గ్రామాలలో ఆస్తులు సైతం అమ్ముకొని రాయచోటి కేంద్రంలో నివాసాలు కొనుగోలు చేయడం స్థలాలు కొనుక్కోవడం జరిగిందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలందరికీ కూడా తీరని అన్యాయం జరిగిందని అఖిలపక్ష కమిటీ విమర్శించింది. గత ఎన్నికల సందర్భంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని



స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మారని అన్నారు. రాయచోటి ప్రజల అభిప్రాయం తీసుకోకుండానే సుదూర ప్రాంతంలో ఉన్న మదనపల్లెలో రాయచోటిని విలీనం చేయడం ఈ ప్రాంత వాసులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దడానికి రాయచోటి కేంద్రానికి సమీపంలోనే ఉన్న కడప జిల్లాలోని సుండుపల్లి వీరబల్లి చక్రాయపేట మదనపల్లి జిల్లాలోని కేవీ పల్లి కలకడ గుర్రంకొండ పెద్దమండెం అనంతపురం జిల్లాలోని ఎన్ పి కుంట మండలాలతోపాటు రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు చిన్నమండెం సంబేపల్లి లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాల తోపాటు 14 మండలాలను రాయచోటి కేంద్రంతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మండలాలన్నీ కూడా రాయచోటికి కేవలం 30 కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్నాయని ఈ మండలాల ప్రజలందరూ కూడా అన్ని రకాల పనులకు ఇతర అవసరాలకు రాయచోటిని ఆశ్రయిస్తుంటారని భౌగోళికంగా కూడా శేషాచల అటవీ ప్రాంతానికి పడమటి ప్రాంతానికి ఈ మండలాలు చెందుతాయని వారన్నారు. ఈ సమావేశంలో భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ పి టి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు లోక్సత్తా గిరిబాబు యాదవ్ ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ విశ్వనాథ్, రజక సంఘం శ్రీనివాసులు రమేష్ రమణ ఎంఐఎం పార్టీ ఎం ఖాదర్ బాషా
కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నై కృష్ణ లంబాడి సంగం శంకర్ నాయక్ ఎస్ టి యు నాయకులు వై విశ్వనాథరెడ్డి
హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రెడ్డి అప్ప రెడ్డి కాంగ్రెస్ పార్టీ మన్సూర్ అలీ ఖాన్ ఎం వెంకటరమ జనసేన పార్టీ రియాజ్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ అస్లాం సహారా వెల్ఫేర్ అసోసియేషన్ అఫ్తాబ్ ఐ ఏ ఎల్ న్యాయవాదులు డి నాగమణి నిరంజన్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ కె విక్రమ్
ఆర్ అమీర్ భాష బహుజన రక్షణ సమితి నాయకులునాగార్జున ఉపాధ్యాయులు రెడ్డన్న ఎస్ జనార్దన్ రాజు తదితరులు పాల్గొన్నారు

6 న ఉద్యమ కార్యాచరణ సమావేశం

ఈనెల ఆరవ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు పట్టణ ప్రముఖులతో పాటు అఖిలపక్ష కమిటీ నాయకులను రాయచోటి అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సమావేశపరిచి 14 మండలాల తో కలిపి రాయచోటిని ప్రత్యేక జిల్లా గా ఏర్పాటు చేయాలని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అఖిలపక్ష కమిటీ నాయకులు తెలిపారు

# తాడేపల్లి నుండి జగన్ రెడ్డి డైరెక్షన్లో మా మండిపల్లి రాముడి పైన విమర్శలా

**●సెంటిమెంట్ పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం శ్రీకాంత్ రెడ్డి కి సిగ్గుచేటు**

**●కుటుంబంలోని మహిళల పైన అల్లరి మూకలతో సోషల్ మీడియాలో నీ చాతి నీచంగా మాట్లాడిస్తున్న శ్రీకాంత్ రెడ్డి కి తగదు**

**●టీడీపీ నాయకులు బుక్కే విశ్వనాథ్ నాయక్, మహమ్మద్**

**రాయచోటి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 4**

గత కొద్ది రోజులుగా అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లికి తరలించడం భావోద్వేగానికి గురై గౌరవ మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పుతూ కంటతడి పర్వంతమై ఒకవైపు బాధతో ఆవేదన వ్యక్తం చెందుతుంటే ... మరోవైపు ఇదే అదునుగా రాజకీయంగా యువ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఎదుర్కోలేక కుటిలమైన రాజకీయంతో తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుండి జగన్మోహన్ రెడ్డి ఇచ్చేటువంటి డైరెక్షన్ తో ... కేవలం రాజకీయ కక్షతో విమర్శలతో ఆఖరికి కుటుంబంలోని మహిళల పట్ల కూడా అనరాని మాటలు అనిపించి ప్రజలను రెచ్చగొట్టి తద్వారా రాజకీయంతో చలిని కాల్చుకోవాలనుకోవడం సిగ్గుచేటని .. ఆత్మఘోష ర్యాలీ పేరు వైకాపా వాళు డీజే లతో ఆనందోత్సవాలతో డ్యాన్సులు



వేసుకుంటూ సంబరాలు చేసుకోవడం మీడియా ముందర ఏమో బాధపడుతూ మాట్లాడడం... నటించడం ఇంతకన్నా నీచమైన రాజకీయం మరొకటి లేదని.. ఇప్పటికైనా ప్రజలను రెచ్చగొట్టేటువంటి ధోరణి మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

జిల్లా కేంద్రం తరలిపోతుందని వైకాపా వాళ్లకు తెలిసి ఉంటే మరి ఎందుకు ఒక్కరోజు కూడా ఆందోళన కార్యక్రమాలు చేపట్టలేదు నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. కేవలం మంత్రివర్యులు యువ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఎదుర్కోలేక ఇంత నీచానికి దిగజారడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్ని సున్నితంగా పరిశీలిస్తున్నారని ఆలోచిస్తున్నారని దగ్గరలో వైకాపా అల్లరి మూకలకు ప్రజలే సమాధానం చెబుతారని తెలిపారు.

### 2019 సార్వత్రిక ఎన్నికలలో జగన్ ఇచ్చిన హామీలు మరిచిపోయారా శ్రీకాంత్ రెడ్డి

అధికారంలోకి వచ్చిన ఒక వారంలో సిపిఎస్ రద్దు అని మోసం చేయలేదా, మద్యపానం నిషేధం చేస్తామని చెప్పి నాసిరకం మద్యాన్ని తయారుచేసి రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని రేట్లను పెంచుతూ కేవలం విషపూరితమైన స్పిరిట్ను కలుపుకొని లక్షలమంది ఆడబిడ్డల తాళిబొట్టులను తెంపింది మీరు కాదా మీ ప్రభుత్వం కాదా ప్రజల రక్త మాంసం తాగి శవాల పైన రాజకీయం చేసింది వైసిపి పార్టీ కాదా , ప్రతి ఏటా జనవరి కి జాబ్ క్యాలెండర్ ఖాజా పోస్టులను విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులకు మోసం చేయడం..వంటి.. వాగ్దానం చేసి మాట ఇచ్చి మాట తప్పలేదా అంటూ ప్రశ్నించారు రాజకీయాలలో సహజంగా విమర్శలు ప్రతి విమర్శలు రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యవద్దంగా ఉండాలని ఉద్దేశపూర్వకంగా పేటీఎం బ్యాచ్ లను రెచ్చగొట్టి తద్వారా గొడవలను సృష్టించి రాజకీయంగా చలికాంచుకోవాలని సిగ్గుచేటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

కోట్ల రూపాయలతో వైకాపా కార్యాలయానికి కట్టుకోవడానికి నిధులు ఉంటాయి ప్రభుత్వ కార్యాలయాల్లో కట్టుకోవడానికి నిధులు ఉండవా శ్రీకాంత్ రెడ్డి

ప్రభుత్వ స్కూల్లో హాస్టల్లో సాంఘిక సంక్షమ హాస్టల్స్ లలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయం మిగిలిన ప్రభుత్వ కార్యాలయాలు టీ టీ సి హాస్టల్ లాంటి పెట్టుకొని పేద విద్యార్థులకు విద్యకు దూరం చేసిన పాపం నీది కాదా అని ఆవేదన వ్యక్తం చేశారు..

జిల్లా ఏర్పాటుకు ముందు ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులు డీకేటి భూములు వందల ఎకరాలు ఒక పథకం ప్రకారం కాజేసీ జిల్లా కేంద్రాన్ని తీసుకురావడం ప్రజలకు తెలియదనుకుంటున్నారా మీరు ఆడే ప్రతి నాటకం ప్రజలకు తెలుసు కాబట్టే మా మండిపల్లి రాముడన్నకు రాయచోటి శాసనసభకు పంపించారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రెచ్చగొట్టకుండా ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయాలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్మాట్లి శ్రీనివాసులు నాయుడు,

# విధ్వంసం నుంచి వికాసం దిశగా విద్యుత్ సంస్థలు ..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**తెలుగు వెలుగు న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 04**

వైసీపీ విధ్వంసకర పాలనలో విద్యుత్ సంస్థలు చితికిపోయాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తగ్గించిన విద్యుత్ చార్జీలపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. లక్ష 29 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం





అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటికీ ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని చెప్పారు. అంతేకాక యూనిట్ ధరపై రూ. 13 పైసలు చార్జీలు తగ్గించి, ప్రజలపై పడుతున్న రూ. 4 వేల, 498 కోట్లను భారాన్ని కూటమి ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. జగన్ రెడ్డి ట్రూ అప్ ద్వారా ప్రజలపై భారం మోపితే.., ట్రూ డౌన్ అమలు ద్వారా ఆ భారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తగ్గిస్తున్నారని వివరించారు. అలానే సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ కనెక్షన్ ను అందజేస్తోందని తెలిపారు. గాడి తప్పిన అన్నీ ప్రభుత్వ రంగ వ్యవస్థలను గాడిన పెట్టి, రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని జూలకంటి కొనియాడారు. ఈ సమావేశంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం.

**తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 4 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు ఆదివారం క్షత్ర పురవీధుల్లో



ఊరేగారు. తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు. అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షత్ర పురవీధుల్లో గజలక్ష్మ, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఎల్టిఆర్ చట్టానికి తూట్లు

**తెలుగు వెలుగు న్యూస్ వెంకటాపురం, జనవరి 04:**

ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ (ఎల్టిఆర్) చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు అక్రమంగా భూముల క్రయవిక్రయాలు జరిపి నిర్మాణాలు చేపడుతున్నారని గొండ్వాన సంక్షమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఆరోపించారు. ఆదివారం వెంకటాపురం మండలంలోని పలు ఆదివాసీ గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, మండల కేంద్రంలో గిరిజనేతరులు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే పంచాయతీ, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 244 ప్రకారం ఐదవ షెడ్యూల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ఉ1939 (ఎల్టిఆర్)తో పాటు 1/59, 1/70 వంటి పటిష్టమైన చట్టాలు అమలులో ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా లక్షల రూపాయలతో భూముల లావాదేవీలు



జరుగుతున్నాయని తెలిపారు. చట్టాల్లోని లోసుగులను ఉపయోగించుకొని గిరిజనేతరులు భూములు పొందుతున్న తీరుపై అధికార యంత్రాంగం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులు భూములు కోల్పోయి మళ్లీ అడవులకే వెళ్లే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వెంకటాపురం మండల కేంద్రంలో జరుగుతున్న గిరిజనేతరుల భూముల క్రయవిక్రయాలు, కొత్త నిర్మాణాలను నిలిపివేసి అక్రమ కట్టడాలను తొలగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పర్శిక్ అనిల్, నవీన్తో పాటు పలువురు ఆదివాసీలు పాల్గొన్నారు.

# టాన్స్ ఫార్మర్ల దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలి..!

**-పట్టణ, రూరల్ పోలీసులను ఆదేశించిన జూలకంటి..!**

**తెలుగు వెలుగు న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 04**

వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మార్ల దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టణ, రూరల్ పోలీసులను ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనం కేసులను తక్షణమే పరిష్కరించి, దొంగలను అరెస్టు చేయాలన్నారు. బాధిత రైతుల నుంచి ఫిర్యాదులపై కేసు నమోదు చేసి..,వెంటనే నష్టపోయిన పరిహారాన్ని రికవరీ చేయాలని సూచించారు. రైతులను క్షభకు



గురిచేస్తున్న దొంగలను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షంచేది లేదని.., వారి వెనుక ఎంతటి వారు ఉన్నా కఠినంగా శిక్షస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా ఎస్పీ కృష్ణారావుతో మాట్లాడానని, త్వరలో రైతులు నష్టపోయిన నష్టపరిహారాన్ని రికవరీ రూపంలో అందజేస్తామని వివరించారు. ఈ ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్ముడు అనారోగ్యంతో మృతి.

**కుందుర్పి, జనవరి 4,తెలుగు వెలుగు న్యూస్**

మండలంలోని ఆపిలే పల్లి గ్రామంలో కుందుర్పి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కే ,మారుతి సోదరుడైన కే, అజయ్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా శనివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో మృతి చెందారు.. ఈ విషయం తెలుసుకున్న కుందుర్పి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వై ,మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కుందుర్పి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జి ,బొజ్జప్ప, బి, బ్లాక్ అధ్యక్షులు ,గౌని, తిప్పేస్వామి, డిసిసి సెక్రెటరీ ,వై హెచ్ ,రామాంజనేయులు కుందుర్పి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కే ,హనుమంత్ రెడ్డి ,కుందుర్పి మండల కాంగ్రెస్ పార్టీ ,సెక్రెటరీ ,నిజవల్లె గోపాల్ ,కుందుర్పి



మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఈ ,గంగాధర్ కుందుర్పి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, నిజవల్లి రామప్ప ,ఆ మృతిడిపార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిరారు , మృతిడీ కుటుంబ సభ్యులుకు సంతాపం వ్యక్తం చేసి ,వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎళ్ళవేళలా అండగా ఉంటుందని మనో ధైర్యాన్నిచ్చారు. ఈ

# హైదరాబాద్లో ధూపదీప నైవేద్య సంఘం అర్చకుల సమావేశం

**●మండల ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి**

**●భారీగా తరలిరావాలని పిలుపు**

**ఎల్కతుర్తి, జనవరి 04 తెలుగు వెలుగు**

హైదరాబాద్లో నిర్వహించనున్న ధూపదీప నైవేద్య సంఘం అర్చకుల రాష్ట్రస్థాయి సమావేశానికి ఎల్కతుర్తి మండలం నుంచి ప్రతి అర్చకుడు తప్పనిసరిగా హాజరుకావాలని ఎల్కతుర్తి మండల ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ పిలుపు మేరకు అర్చకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కార లక్ష్యంగా తేదీ 05-01-2026, సోమవారం నాడు హైదరాబాద్లో ఈ సమావేశం



నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్చకుల హక్కులు, సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించేలా ఈ సమావేశం కీలకంగా మారనున్నందున, ఎల్కతుర్తి మండలంలోని ప్రతి అర్చకుడు ఐక్యంగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆత్మహత్య పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

**●పల్నాడు ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి**

**తెలుగు వెలుగు న్యూస్, మాచర్ల రూరల్, జనవరి 4:**





పల్నాడు జిల్లా మాచర్ల రూరల్ రాయవరం జంక్షన్, దుర్గి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన పల్నాడు ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంకును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు వెలుగు
గురువారం జనవరి 1 2026

# మాచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 11వ విడత స్వచ్ఛభారత్ కార్యక్రమం .

తెలుగు వెలుగు న్యూస్
పల్నాడు జిల్లా ప్రతినిధి
జనవరి 04

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 04.01. 2026 ఆదివారం 11వ విడత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం మాచర్ల ఎంపీడీవో ఆఫీస్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ మన ప్రధానమంత్రి వర్యులు పూజ్యులు, పెద్దలు నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో మరియు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు యొక్క స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం లో పిచ్చి చెట్లు తో అపరిశుభ్రంగా ఉన్న విషయం గుర్తించి ఎంపీడీవో ,ఫణి కుమార్ నాయక్ గారి యొక్క



సూచనల మేరకు శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో పిచ్చి చెట్లను మరియు కంపచెట్లను తొలగించి శుభ్రం చేశారు. మానవసేవయే, మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, పరిశుభ్రతలోనే పరమాత్ముడు ఉన్నాడు మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఈ స్వర్ణాంధ్ర, స్వచంద్ర కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10:00 వరకు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో ఆర్ .ఇ. వి ఫణి కుమార్ నాయక్ , మరియు డిప్యూటీ ఎంపీడీవో వి.కోటేశ్వరావు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఈ విధంగా ప్రతి ఆదివారం స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి గవర్నమెంట్ ఆఫీసులు మరియు ప్రభుత్వ ఆఫీసులు స్కూలు ,కాలేజీలలో, స్మశాన వాటికలోని నిర్వహించడం ముఖ్యంగా ఈరోజు మా మండలం ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహించటం చాలా ఆనందదాయకమని చాలా అభినందించదగ్గ విషయం అన్నారు .కాబట్టి ప్రతి ఒక్కరు కూడా శ్రీ రామకృష్ణ సేవా సమితి వారికి సహకరించి ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని ప్రతి వారం కూడా స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ స్వర్ణాంధ్ర ,స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులను మరియు మండల ప్రజా పరిషత్ ఆఫీసులోని ఉద్యోగులందరినీ పేరు పేరు నా మెట్టు గోవిందరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ .రుక్మిణి , తాడూరి శ్రీనివాసచారి తాడూరి కళ్యాణి, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, కొండ సాని మంగిరెడ్డి, సుందరమ్మ ,మారుతి,కే. లక్ష్మరెడ్డి మండల ప్రజా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కే. రవి, పంచాయతి సెక్రటరీ రేగులవరం ఎం. బాబు నాయక్, పంచాయతీ సెక్రెటరీ గన్నవరం మునీర్ మౌలాలి, ఆఫీస్ సబార్డినేట్ వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సవాల ర్యాలీ

- సిపిఐ పార్టీది వందేళ్ల త్యాగాల చరిత్ర
- సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ
- నిజాంను తరిమికొట్టి లక్షల ఎకరాలు పేదలకు పంచిన పార్టీ సిపిఐ
- ఎర్రజెండా పార్టీల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం
- సిపిఐ కార్యకర్తలు, రెడ్ షర్ట్ వాలంటీర్లతో ఎరుపుమయమైన కరీంనగర్
- ర్యాలీలో అగ్ర భాగాన నిలిచిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, నేతలు చాడ, తక్కల్లపల్లి, కలవేన






కరీంనగర్ తెలుగు వెలుగు

కరీంనగర్ లో అంబరాన్నంటిన సిపిఐ వందేళ్ళ సంబరాలు.

భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రస్తానంలో ప్రజాపోరాటాలు, ఉద్యమాలు, నిర్బంధాలు త్యాగాలతో కూడిన చరిత్ర అని, ప్రజల పక్షన నిలబడి కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్ లో ఆదివారం కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ శతవసంతాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ, బహిరంగ సభకు పల్లా వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగరంలోని సర్కస్ గ్రౌండ్ నుండి భారీ ర్యాలీ రెవెన్యూ గార్డెన్ వరకు సాగింది. అనంతరం రెవెన్యూ గార్డెన్ లోజిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26తో వందేళ్లు పూర్తి చేసుకుందని, ఈ దేశంలో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొదట పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని వెంకట రెడ్డి గుర్తు చేశారు. దేశంలోని అన్ని రంగాల్లోని ప్రజలను ప్రజాసంఘాలను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో బాగస్వాములను చేసిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు స్వాతంత్ర్య పోరాటంలో బాగస్వాములైనారని, కానీ నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజేపి పార్టీ.. ఆ పార్టీ నాయకులు అప్పుడు లేరని అన్నారు. ఆర్ఎస్ఎస్ మాత్రం కమ్యూనిస్టు పార్టీ కంటే ఆరు నెలల ముందు ఆవిర్భవించిందని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట అనంతరం తెలంగాణాలో రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొయినోద్దీన్ లాంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణ సాయిధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం కు వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంతంలోని గ్రామాలను వెట్టి నుంచి విముక్తి చేసి లక్షల ఎకరాలు పంచిన చరిత్ర సిపిఐకుందని అన్నారు. ఆ పోరాటంలో వేల మంది కార్యకర్తల ప్రాణాలను త్యాగం చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీదన్నారు. సాయిధ పోరాటానికి వణికి పోయిన పెత్తందారులు, భూస్వాములు, నిజాం తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో విలీనం చేశాడని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రయోజనాలు, ప్రజా సమస్యల పరిష్కారం ఎంతగానో క్రుషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి కార్యక్రమాలు సిపిఐ పోరాటాల ఫలితంగానేమ అమలయ్యాయన్నారు.

ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. కమ్యూనిస్టుల సూచనతో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి చట్టంలో సవరణలు చేసి రాష్ట్రాలపై భారాన్ని మోపుతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యధాతదంగా కొనసాగించాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో కమ్యూనిస్టు పార్టీ పాత్ర గొప్పదని అన్నారు. తెలంగాణ సాయిధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర... 3500 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర. 4500 మంది ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాంటలో కరీంనగర్ కు ప్రత్యేక స్థానముందన్నారు. అనభేరి ప్రభాకర్ రావు లాంటి వాళ్లు పేదల పక్షన కొట్లాడి తన ప్రాణాలను ఫణంగా పెట్టి అమరుడైనారని గుర్తు చేశారు. ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమైతేనే దేశంలో ప్రత్యామ్నాయం కాగలమన్నారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సందర్భంగా కమ్యూనిస్టులు, ప్రజాస్వామిక వాదులు ఏకం కావాలని కోరారు. అప్పుడు ఈ దేశంలో మార్పు తప్పకుండా వస్తుందన్నారు. నరేంద్రమోడి అధికారంలో వచ్చాక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమైందని, సమసమాజస్థాపన కోసం దోపిడి రహిత సమాజం కోసం పార్టీ శ్రేణులు క్రుషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ సంఖ్యలో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందే స్వామి, పొన్నగంటి కేదారి, శంకర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్రెడ్డి, కోయడ సృజన్ కుమార్, బోయిన అశోక్ న్యాలపట్ల రాజు, నాగెల్లి లక్ష్మరెడ్డి, గూడెం లక్ష్మ, బత్తుల బాబు, బోయిన తిరుపతి,పిట్టల సమ్మయ్య, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, బండ రాజిరెడ్డి, గోవిందుల రవి, కొట్ట అంజలి, ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి, కళ్యాణ్, చో క్కల శ్రీశైలం,గజ్జఐలయ్య, మౌలానా, మచ్చ రమేష్, బ్రాహ్మణపల్లి యుగంధర్, రామారావు వెంకటేష్, సుజాత,లక్ష్మ మమత, బిర్లా రమ, స్వాతి, పైడిపల్లి వెంకటేష్, బోయిని పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# బండారగూడెం గ్రామంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు - పంచాయతీ వివరణ

గన్నవరం: తెలుగు వెలుగు ప్రతినిధి సురేష్

బాపులపాడు: మండల పరిధిలోని బండారగూడెం గ్రామంలో మురుగునీటి సమస్యపై వస్తున్న కథనాలపై గ్రామ పంచాయతీ యంత్రాంగం స్పందించింది. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే పలు చర్యలు చేపట్టామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.పూడికతీత పనులు: గత కొన్ని రోజులుగా సీఎస్ఐ (సి.ఎస్.ఐ.) చర్చి నుండి అంపపురం రోడ్డు వరకు ఉన్న డ్రైనేజీ కాలువలను మూడుసార్లు పూడిక తీయడం జరిగింది. దీనివల్ల ప్రస్తుతం ఆ ప్రధాన మార్గంలో ఎక్కడా నీరు నిలబడకుండా సాఫీగా వెళ్తోంది.పల్లపు ప్రాంతాల సమస్య:





గ్రామంలోని పాత సీసీ రోడ్డు ఇతర రోడ్ల కంటే దిగువన (పల్లంలో) ఉండటం వల్ల నీరు నిలిచే సమస్య తలెత్తుతోంది. దీనిని అధిగమించేందుకు తగిన సాంకేతిక చర్యలు తీసుకుంటున్నాము.శాశ్వత డ్రైనేజీ నిర్మాణం: గ్రామంలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సీసీ డ్రైనేజీ (సిసి డ్రైనేజీ) నిర్మాణానికి ఇప్పటికే అంచనాలు (అంచనాలు) రూపొందించాము. నిధులు విడుదలైన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతాము.స్వచ్ఛ సంక్రాంతి - ప్రత్యేక డ్రైవ్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఃస్వచ్ఛ సంక్రాంతిఃలో భాగంగా, సి.పి.ఆర్ (కమిషనర్ ఆఫ్పంచాయితీ రాజ్) వారి ఉత్తర్వుల ప్రకారం.. రేపు, ఎల్లుండి (రెండు రోజుల పాటు) జేసీబీలతో గ్రామం మొత్తం సమగ్రంగా పూడికతీత పనులు చేపట్టి, పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తాము.గ్రామస్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని, పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.గ్రామ పంచాయతీ కార్యాలయం, బండారగూడెం.

# గన్నవరం నియోజక వర్గ అభివృద్ధియే నా అజెండా: యార్లగడ్డ వెంకట్రావు





గన్నవరం నియోజవర్గం
తెలుగు వెలుగు ప్రతినిధి సురేష్

గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే తన ఏకైక లక్ష్యమని, గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పర్యటించిన ఆయన, 'పల్లె పండుగ 2.0'లో భాగంగా రూ. 2 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్ను ప్రారంభించారు. అనంతరం కోటగట్టు సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ బస్సు షెల్టర్ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నున్న వెస్ట్ బైపాస్ అండర్పాస్ నుండి నున్న సెంటర్ వరకు రోడ్డు కుచించుకుపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, దీని పరిష్కారానికి రూ. 9 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 4.30 కోట్ల నిధుల కోసం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ను కోరినట్లు వెల్లడించారు. రోడ్డు ఆక్రమణల తొలగింపు సమయంలో వ్యాపారులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, తాను వ్యాపారులకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలోకి వచ్చే 9 గ్రామాలపై నిర్లక్ష్యం తగదని అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా మాదిరిగానే ఎన్టీఆర్ జిల్లా నుండి కూడా సమానంగా నిధులు రావాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం కుదేలైందని, తొమ్మిది సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేశారని విమర్శించారు. అయితే, ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై పడకూడదనే ఉద్దేశంతో రూ. 4,498 కోట్లను కూటమి ప్రభుత్వమే భరిస్తుందని యార్లగడ్డ వెంకట్రావు వెల్లడించారు. దావాజిగూడెం రోడ్డు విస్తరణతో పాటు గన్నవరం పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయాల ఆధునికీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని సమస్యలపై ఆయా గ్రామాల ప్రజలు సమావేశాలు నిర్వహించి తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన కార్యాలయంలో సంప్రదిస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ రూరల్ మండల ఎంపీడీఓ విగిన్స్, టిడిపి మండల అధ్యక్షులు గొడ్డళ్ల చిన రామారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి దుర్గారావు, నున్న గ్రామ టిడిపి అధ్యక్షులు కలతోటి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు మాదు శివరాంప్రసాద్, గండికోట సీతయ్య, బొకినాల తిరుపతిరావు, గంపా శ్రీనివాస్, గుంటక సుబ్బారెడ్డి, పట్టపు చంటి, బేతపూడి ముత్తయ్య, అంగజాల లక్ష్మ నారాయణ, గుండాల వెంకటేష్, మేక నాగబాబు, మిరంపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల్లో జోష్ నింపిన అపూర్వ కలయిక

## ఒకరితో ఒకరు తమ కష్ట సుఖాలను పంచుకున్న పూర్వ విద్యార్థులు

తెలుగు వెలుగు న్యూస్,స్టేషన్ రోడ్డు,విశాఖపట్నం,జనవరి5

1986--1987బ్యాచ్ సెయింట్ పీటర్స్ విద్యార్థుల గెట్ టుగెదర్ పార్టీ ఆద్యంతం ఉత్సాహం గా ఉల్లాసంగా సాగింది,పూర్వ విద్యార్థులు తమ యొక్క ఉద్యోగాల పరంగా తమ యొక్క హోదాలను మరచి తమ సాటి పూర్వ విద్యార్థులతో చిందులు వేశారు,,ప్రముఖ న్యాయవాది కోడి శ్రీనివాసరావు తనదైన స్టైల్ లో జోక్స్ వేస్తూ అందరిని ఉత్సాహపరిచారు,,డీజే సాంగ్స్ కు విద్యార్థులు ఒకరికి ఒకరు ఉత్సాహపరుచుకుంటూ ఫుల్ జోష్ గా స్టెప్పులు వేశారు,,డాక్టర్ రాము ఆరోగ్యపరమైన సలహాలు ఇచ్చారు,, సనపల వర ప్రసాద్ కార్యక్రమానికి వ్యాఖ్యతగ వ్యవహరించారు,పూర్వ విద్యార్థి ఆర్ ఎస్ వి ప్రసాద్ పల్సర్ బైక్ సాంగ్ కి స్టెప్స్ వేసి అందరిని అలరించారు,,కార్యక్రమానికి పూర్వ విద్యార్థి రెవరెండ్ ఫాదర్ రవీంద్ర,ఐపీఎస్ శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,కార్యక్రమాన్ని విజయవంతం గా ఆర్గనైజ్ చేసిన ప్రసన్నను అందరూ అభినందించారు,,ఈ కార్యక్రమములో ఈరోతి కృష్ణ,కోళ్ల రత్నకుమార్,గోర్లు శివ కుమార్,రెడ్డి రాజశేఖర్,జోసెఫ్, పైల రాజశేఖర్,కర్రి




శ్రీనివాసరావు, చిట్టి,గెడ్డం రాజశేఖర్,గెడ్డం విజయాకుమార్,విజయశేఖర్, దమరేసింగ్ బాస్,తేలి ప్రకాష్,యలమంచిలి విజయకుమార్,హనుమంత్,త్రినాథ్, పల్లా సోమేశ్వరరావు,ఎల్ ఐ సి సురేష్,నిమిడితల్లి ప్రసాద్, బుడి శ్రీను, ఆలేటి రాయప్ప,మోహన్,ఉదయ్ దత్,సూరి(చిరజీవి ఫ్యాన్స్),బూర శ్రీను,భూపతిరాజు శ్రీనివాసరావు,బోండా పురుషోత్తం,, గొంప బ్రహ్మం, వెంట జగన్మోహన్,కస్టమ్స్ సత్యనారాయణ,సలీం, బెత రవి ప్రకాష్,బోను నాగేశ్వరరావు,,వేణు,బమ్మిడి జాన్,మిడతాడ వెంకటేష్,శ్రీధర్(పోర్ట్, ఏఈ),సైలాడ మధు,చందక గణేష్,మల్లా రమేష్, నవుడు దాసు, వాకాడ నాగరాజు, మరియు మహేంద్ర(మహి)తదితరులుపాల్గొన్నారు,,

# బికేఆర్ సేవా సంస్థల సేవలు అనిర్వచనీయం: గన్నవరం సి.ఐ. బి.వి. శివప్రసాద్





గన్నవరం తెలుగు వెలుగు ప్రతినిధి సురేష్

బికేఆర్ సేవా సంఘం అమ్మ చిల్డ్రన్ హోమ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పేద మహిళలకు అనాధ బాలలకు బట్టల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా గన్నవరం పరిసర ప్రాంతాలలో బి కే ఆర్ సేవా సంఘం చేసిన సేవలు అనిర్వచనీయమైనవని, వృద్ధాశ్రమంతో పాటుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ఈ సంస్థ ఆదర్శవంతంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా కష్ట సమయాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందంజలో ఉండటం అభినందనీయమని ఈ సందర్భంగా బీ కే ఆర్ సేవా సంస్థల చైర్మన్ కానూరి శేషు మాధవి ని ప్రశంసించారు. సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ కానూరి శేషు మాధవి మాట్లాడుతూ వృద్ధాశ్రమం తో పాటుగా భవిష్యత్తులో బాలల విద్య, మహిళల సాధికారత, యువతకు ఉపాధి, పేదరిక నిర్మూలన అంశాలలో పనిచేస్తామని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ వృద్ధాశ్రమం నిర్వహణ ఎంతో కష్టంతో కూడుకున్న పని అని అలాంటి కష్ట సాధ్యమైన పనిని గురుతర బాధ్యతగా స్వీకరించి వృద్ధులకు, అనాధ బాలలకు అనేక సేవలు అందిస్తున్న బికేఆర్ సేవా సంస్థలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు మాట్లాడుతూ సంకల్పబలం అకుంఠిత దీక్షతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కరోనా లాక్ డౌన్ లో కొన్ని వేల మందికి సహాయ సహకారాలు అందించిన బికేఆర్ సేవలు మరువలేనివని ఆయన అన్నారు. గన్నవరం గ్రామ సర్పంచ్ పాలడుగు నాని మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఈరోజు బట్టల పంపిణీ చేయడం ఆనందదాయకమని, పేదల ఇళ్లల్లో సంక్రాంతి ఆనందం నింపుతున్న బీ కే ఆర్ కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాదెండ్ల మోహన్, ప్రియాంక రెడీమేడ్ డ్రెస్సెస్ అధినేత లక్ష్మ ప్రియాంక, గన్నవరం ఎంపీటీసీ సభ్యులు పడమట పాండురంగారావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



# విజయ్ 'జన నాయకుడు' ట్రైలర్‌లో బ్లండర్.. ఏఐ (AI) లోగో చూసి నెటిజన్స్ ట్రోల్స్!

విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' చుట్టూ ఇప్పుడు నెట్టింట పెద్ద చర్చ నడుస్తోంది. తెలుగులో దీనిని 'జన నాయకుడు' పేరుతో రిలీజ్ చేస్తున్నారు. ట్రైలర్ విడుదలైనప్పటి నుండి అటు వివాదాలు, ఇటు పోలికల గోల ఈ సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి. లేటెస్ట్ గా ఈ సినిమా ట్రైలర్‌లో ఒక చిన్న 'ఆ× వాటర్‌మార్క్ కనిపించడం పెను దుమారానికి దారితీసింది. ఈ నేపథ్యంలో 'జన నాయకుడు' సినిమాపై సోషల్ మీడియాలో ఫుల్ ట్రోల్స్ తో పాటు విమర్శలను మూటకట్టుకుంటుంది.

### ట్రైలర్‌లో 'గూగుల్ జెమిని' లోగో.. ఎడిటింగ్ తప్పిదమా?

శనివారం విడుదలైన ఈ ట్రైలర్‌లో విజయ్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, పగ తీర్చుకునే వీరుడిగా కనిపించారు. అయితే, ట్రైలర్ మధ్యలో షాట్‌గన్‌ను లోడ్ చేసే ఒక సన్నివేశం తర్వాత, స్క్రీన్ మూలలో చాలా స్వల్పంగా లోగో కనిపించింది. దీనిని పసిగట్టిన నెటిజన్లు స్క్రీన్ రికార్డింగ్‌లతో సహా ఎక్స్ లో రచ్చ మొదలుపెట్టారు. దాదాపు రూ400 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న సినిమాలో ఇంత చిన్న పొరపాటు జరగడంపై ట్రోల్స్ వర్షం కురుస్తోంది. cఒక స్టార్ హీరో చివరి సినిమాలో ఇలాంటి రూకీ మిస్టేక్ ఏంటి?c అని కొందరు, cసినిమా కళకు AI వాడకం అవమానంc అని మరికొందరు మండిపడుతున్నారు. ఆదివారం ఉదయానికల్లా చిత్ర బృందం ఆ పొరపాటును సరిదిద్ది, లోగో లేని వెర్షన్‌ను అప్‌లోడ్ చేసినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

### 'భగవంత్ కేసరి'తో పోలికలు: రీమేక్ ఆ? కాపీనా?

ట్రైలర్ విడుదలైనప్పటి నుండి టాలీవుడ్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'భగవంత్ కేసరి' ఛాయలు ఈ సినిమాలో స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. తండ్రి-కూతురు సెంటిమెంట్ తో పాటు చాలా వరకు ఈ సినిమాను కాపీ చేశారని ట్రోల్స్ నడుస్తున్నాయి. భగవంత్ కేసరిలో శ్రీలీల పాత్రను బాలయ్య ఒక వీరనారిలా ఎలా తీర్చిదిద్దుతారో, ఇందులోనూ 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు పాత్రను విజయ్ అలాగే ఆర్మీ వైపు నడిపిస్తారని తెలుస్తోంది. మొదట భయస్తురాలిగా ఉండి, హీరో శిక్షణలో ఆర్మీలో చేరే అమ్మాయి కథాంశం రెండు సినిమాల్లోనూ సమానంగా ఉన్నాయంటున్నారు. విజయ్ ఇందులో పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తుండగా, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

### రాజకీయ అరంగేట్రం వేళ.. ఒకే ఒక్కడు!

విజయ్ తన రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (TVK) స్థాపించిన తర్వాత నటిస్తున్న చివరి సినిమా ఇది కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. 2026 ఎన్నికల బరిలో దిగబోతున్న విజయ్, ఈ సినిమా ద్వారా తన రాజకీయ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. అందుకే ఈ చిత్రానికి cప్రజాస్వామ్య జ్యోతిc అనే ట్యాగ్‌లైన్ ఇచ్చారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీపై అంచనాలు తారా స్థాయికి చేరారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అదరగొట్టారు. సంక్రాంతి కానుకగా 'జన నాయగన్ జనవరి 9, 2026న గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. మరి AI వివాదాన్ని, 'భగవంత్ కేసరి' పోలికలను దాటుకుని 'జన నాయకుడు' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

# 'మన శంకరవరప్రసాద్‌గారు' ట్రైలర్ వచ్చేసింది

చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టచ్‌తో పాటు, చిరు అభిమానులు మెచ్చేలా యాక్షన్ హంగులను సినిమాకు జోడించినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ఇప్పటికే అలరిస్తున్నాయి.




# బెల్లంకొండ.... 'రామమ్'




గత ఏడాది 'కిష్కింధపురి'తో విజయాన్ని అందుకున్నారు యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఈ ఏడాది వరస సినిమాలలో సందడి చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. శనివారం సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన కొత్త విశేషాలను వెల్లడించాయి ఆయా చిత్రబృందాలు. శ్రీనివాస్ హీరోగా 'రామమ్' అనే కొత్త చిత్రాన్ని ప్రకటించారు. లోకమాన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని వేణు దోనేపూడి నిర్మిస్తున్నారు. ఇది ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. సాయి శ్రీనివాస్ ఇందులో అకీరా అనే పాత్రలో కనిపించనున్నట్లు శనివారం విడుదల చేసిన ప్రీలుక్‌తో స్పష్టత ఇచ్చారు. సాయి శ్రీనివాస్ నటిస్తోన్న మరో చిత్రం 'హైందవ'. లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని మహేశ్ చందు నిర్మిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఈ సినిమా నుంచి కొత్త లుక్‌ని విడుదల చేశారు. అందులో తను ఓ చేతిలో గొడ్డలి.. మరో చేతిలో మండుతున్న ముసుగుతో యాక్షన్ కోణంలో కనిపించారు. బ్యాగ్రౌండ్‌లో మెరిసే కళ్లతో దూసుకొస్తున్న వరాహరూపం ఆసక్తి రేకెత్తించింది. ఆయన నటిస్తోన్న మరో చిత్రం 'టైసన్ నాయుడు' నుంచీ ఓ కొత్త స్టిల్ విడుదలైంది.



# రజనీ 173.. దర్శకుడు ఖరారు

కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రాన్ని కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి తొలుత సి.సుందర్‌ను దర్శకుడిగా ప్రకటించినప్పటికీ ఆ తర్వాత తను దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీంతో ఇప్పుడీ చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశాన్ని 'డాన్' ఫేమ్ శిబి చక్రవర్తి అందుకున్నారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ శనివారం అధికారికంగా ప్రకటించింది. ఇది మంచి ఎంటర్‌టైన్‌మెంట్, అద్భుతమైన విజువల్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ఉన్న రజనీ అభిమానులకు స్పెషల్ ట్రీట్‌గా ఉంటుందని.. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ మొదలవుతుందని.. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. దీనికి అనిరుధ్ సంగీతమందిస్తున్నారు. ఇతర తారాగణం, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

# రాజా సాబ్ఃలో బొమన్ ఇరానీ పాత్రే అసలైన ట్విస్ట్.. మారుతి రివీల్ చేసిన షాకింగ్ అప్‌డేట్!

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో వస్తున్న హారర్-కామెడీ థ్రిల్లర్ 'ది రాజా సాబ్ఙ అత్యంత భారీ అంచనాలతో తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రం సంక్రాంతి బరిలోకి రెడీ అయింది. ప్రభాస్ కెరీర్‌లో ఇప్పటివరకు చూడని సరికొత్త కోణాన్ని ఆవిష్కరించారు. ఈ సినిమాలో కేవలం ప్రభాస్ మేకోవర్ మాత్రమే కాదు, కథలో వచ్చే ట్విస్టులు కూడా ప్రేక్షకులను థ్రిల్ చేయనున్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ దిగ్గజ నటుడు బొమన్ ఇరానీ పోషిస్తున్న పాత్ర ఈ సినిమాకు వెన్నెముక వంటిదని లేటెస్ట్ గా డైరెక్టర్ మారుతి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



### కథను మలుపు తిప్పే పాత్ర

దర్శకుడు మారుతి ఇటీవల ఇచ్చిన అప్‌డేట్ ప్రకారం.. బొమన్ ఇరానీ ఈ చిత్రంలో ఒక సైకియాట్రిస్ట్ (గాంఎష్ట్రఖ్‌తీఅర్) పాత్రలో కనిపించబోతున్నారు. cసినిమాలో బొమన్ ఇరానీ గారి ఎంట్రీ తర్వాత కథా గమనం పూర్తిగా మారిపోతుంది. అప్పటివరకు హారర్-కామెడీగా సాగుతున్న సినిమా, ఆయన రాకతో ఎవరూ ఊహించని మలుపు తిరుగుతుంది. ఒక సీరియస్ టోన్ నుంచి అన్-ఇమాజినబుల్ థ్రిల్లింగ్‌లోకి కథ వెళ్తుందిc అని మారుతి పేర్కొన్నారు. కేవలం 15 నుండి 16 నిమిషాల నిడివి ఉన్నప్పటికీ, బొమన్ ఇరానీ పాత్ర ప్రేక్షకులను కట్టిపడేస్తుందని మారుతి ధీమా వ్యక్తం చేశారు. కథ విన్న వెంటనే ఆయన ఆ పాత్రలో లీనమైపోయారని, తెలుగు, హిందీ భాషల్లో స్వయంగా డైలాగ్స్ చెప్పారని డైరెక్టర్ ప్రశంసించారు. ట్రైలర్‌లో చూసినట్లుగా ఆయన లుక్ చాలా డిఫరెంట్‌గా, ఆకట్టుకునేలా ఉండబోతోందని తెలిపారు.

### భారీ తారాగణం..

ఈ చిత్రంలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మరో ముఖ్య పాత్రలో వర్సటైల్ యాక్టర్ సంజయ్ దత్ కనిపిస్తుండటం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణ. థమన్ అందిస్తున్న సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ హారర్ ఎలిమెంట్స్‌ను సరికొత్త స్థాయిలో చూపించనున్నాయి. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , ఐవీ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మించారు.

### సంక్రాంతికి 'రాజా' వేట మొదలు!

జనవరి 9, 2026న సంక్రాంతి కానుకగా 'ది రాజా సాబ్ఙ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రభాస్ మార్క్ మాస్ ఎలిమెంట్స్, మారుతి మార్క్ కామెడీ,బొమన్ ఇరానీ వంటి నటుల పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌తో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. 'ది రాజా సాబ్ఙ కేవలం నవ్వులు, భయమే కాకుండా.. బొమన్ ఇరానీ పాత్ర ద్వారా ఒక బలమైన మైండ్ గేమ్, థ్రిల్లింగ్‌ను అందించబోతోందని స్పష్టమవుతోంది. మరి బాక్సీఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను సృష్టిస్తుందో చూడాలి.



# 'దిల్ దియా'... ఓ నగ్న సత్యం!

ఆధునిక సంబంధాల్ని నిజాయతీగా ఆవిష్కరించే ప్రయత్నమే మా చిత్రం అంటున్నారు పూర్ణనాయుడు. ఆయన నిర్మాతగా... చైతన్యరావు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'దిల్ దియా'. ఏ నేక్డ్ ట్రూత్... అనేది ఉపశీర్షిక. కె.క్రాంతిమాధవ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇరా, సఖి, జెస్సీ కథానాయికలు. మణిచందన, ప్రమోదిని, వీరశంకర్ కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం చిత్రీకరణ చేసుకొంటున్న ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని ప్రముఖ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేశారు. పోస్టర్ చాలా ఆసక్తికరంగా, లోతైన భావాన్ని చెప్పేలా ఉందంటూ అభినందించారు. 'ఓనమాలు'తో ప్రయాణం మొదలుపెట్టిన క్రాంతిమాధవ్ 'వరల్డ్ ఫేమస్ లవర్' తర్వాత తెరకెక్కిస్తున్న చిత్రమిది. ప్రేమ, మోహం, వైఫల్యం, సాన్నిహిత్యం, ఆత్మగౌరవం తదితర అంశాలతో ముడిపడిన కథని నేటి తరానికి నచ్చేలా దర్శకుడు చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని, ప్రేమ, భావోద్వేగాల సంక్లిష్టతని ఇందులో ఆవిష్కరించే తీరు బాక్సాఫీస్‌కి కొత్త భాషను పరిచయం చేసేలా ఉంటుందని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: పి.జి.విందా, సంగీతం: ఫణికల్యాణ్, కూర్పు: రా - షా (రవి - శశాంక్), ప్రొడక్షన్ డిజైన్: చిన్నా.

# తిరిగెళ్లే ఆలోచనే లేదు..

"ప్రజలకు మంచి చేస్తానంటూ ఇందులోకి రాకు.. నిన్ను నువ్వు కాపాడుకొని పారిపో.." అంటూ విజయ్‌కు సవాల్ విసురుతున్నాడు ప్రతినాయకుడు. మరి దీన్ని ఆయనెలా తిప్పికొట్టారో తెలియాలంటే 'జన నాయకుడు' సినిమా చూడాల్సిందే. విజయ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి హెచ్.వినోద్ దర్శకత్వం వహించారు. పూజా హెగ్డే, మమితా బైజు, బాబీ దేఒల్ కీలక పాత్రలు పోషించారు. శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "చితక్కొట్టడంలో కూడా రికార్డు ఉన్న వాడి పేరు విన్నావా? అతనే దళపతి.. ముట్టుకోకు ముక్కలు చేసేస్తాడు" అంటూ తండ్రీకూతుళ్ల అనుబంధం, రాజకీయాలు లాంటి అంశాల చుట్టూ తిరుగుతున్న ఈ ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. 'నిన్ను నాశనం చేస్తాను.. అవమానిస్తాను అని ఎవడు చెప్పినా తిరిగెళ్లే ఆలోచనే లేదు.. ఐయామ్ కమింగ్' అని ఆఖర్లో విజయ్ చెప్పిన డైలాగ్ సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 9న థియేటర్లలోకి రానుంది.



# సకుటుంబ సమేతంగా 'సఃకుటుంబానాం'

రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా ఉదయ్ శర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'సఃకుటుంబానాం'. మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మించారు. రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్ ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రం న్యూ ఇయర్ రోజున ఆడియెన్స్ ముందుకొచ్చింది. ఈ సినిమాకు మంచి ఆదరణ దక్కుతోందని తెలియజేసిన టీమ్.. శనివారం సక్సెస్ మీట్ ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'కుటుంబ కథా చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ముందుంటారు. అలాంటి ఈ చిత్రానికి సకుటుంబ సమేతంగా వచ్చి ఆదరించడం ఆనందాన్ని ఇస్తుంది. థియేటర్లు పెరుగుతున్నాయి అంటే సినిమా ఎంత విజయం సాధించిందో అర్థం అవుతుంది' అని అన్నారు. తమ సినిమాను ఆదరించి మంచి హిట్ ఇచ్చిన ప్రేక్షకులకు నటుడు రామ్ కిరణ్, దర్శక నిర్మాతలు థ్యాంక్స్ చెప్పారు.

